4 . 02. 2026

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 240 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper





## హిమాయత్‌నగర్ డివిజన్ ప్రజలకు
## ప్రగతి నివేదిక ఆహ్వానం!



ప్రియమైన హిమాయత్ నగర్ నివాసులారా, మీ అందరి అమూల్యమైన సహాయ, సహకారాలతో గత 5 ఏళ్ల కాలంలో మన హిమాయత్ నగర్ డివిజన్ అభివృద్ధి పథంలో గణనీయమైన పురోగతిని సాధించింది. రోడ్లు, పారిశుద్ధ్యం, పార్కులు, సమాజ సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సాధించిన విజయాలను మీ ముందు ప్రదర్శించేందుకు ఐదేళ్ల ప్రగతి నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో మీ ముందుంచబోతున్నాం. మీ అందరూ అమూల్యమైన సమయాన్ని కేటాయించి ఈ కార్యక్రమంలో పాల్గొని, మీ అభిప్రాయాలు, సూచనలతో మరింత ఉత్తమ అభివృద్ధికి దిశానిర్దేశం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం.

మీ భాగస్వామ్యమే మన భవిష్యత్ అభివృద్ధికి కీలకం!

మీ అందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం.

మనమంతా కలిసి మన హిమాయత్‌నగర్‌ను మరింత అందమైన డివిజన్ గా తీర్చిదిద్దుదాం!

తేది : 04-02-2026 బుధవారం రోజున , సా॥ 7-00 గం॥లకు

**స్థలం : ఈడెన్ గార్డెన్** , రామకోట్ , హైదరాబాద్.

ఫోన్ : 8919973881, 8328009170, 9502736017



ధన్యవాదాలతో,

మీ.. **MAHALAKSHMI RAMAN GOUD**

MA., LLB

**HIMAYATH NAGAR CORPORATOR &**
**GHMC STANDING COMMITTEE MEMBER**

## కేంద్ర ప్రభుత్వం ఇంటింటి సర్వేలో ఓబీసీ కాలమును చేర్చనందుకు కేంద్ర ప్రభుత్వ గెజిట్ చించి నిరసన తెలిపిన బీసీ జేఏసీ

- కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ను తక్షణమే సవరించి ఓబీసీ కాలమ్ ను చేర్చాలి
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:** కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో కుల గణన కోసం జనవరి 22,2006 రోజున కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని దీనిలో 12వ ప్రశ్నలో మీరు ఎస్సీ,ఎస్టీ, ఇతరులు అని అడిగారు కానీ ఆ కాలములో ఓబీసీ అని ప్రత్యేకంగా చేర్చనందుకు పట్టణంలోనీ ఆచార్య జయ శంకర్ విగ్రహం ముందు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో గెజిట్ నోటిఫికేషన్ చించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓబీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఓబీసీ ప్రధానిగా ఉన్న ఓబీసీలకు న్యాయం జరగడం లేదన్నారు.ఓబీసీల కాలాన్ని ప్రత్యేకంగా చేర్చకపోవడం మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 70 కోట్ల మంది ఓబీసీలు తమ అస్తిత్వాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఓబీసీల కులగణన చేపట్టకుండా ఓబీసీల లెక్కలు తెలవకుండా ఓబీసీలకు న్యాయమైన వాటా దక్కదన్నారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న ఓబీసీల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కులగణన జరిగితేనే విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ప్రణీత్, హనుమంతు, రోహిత్, సిద్దు, షంషు, సైదులు, సతీష్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు బీ- ఫామ్ లు





**వనపర్తి, వెలుతురు ప్రతినిధి :** వనపర్తి నియోజకవర్గం పరిధిలోని పెబ్బేరు మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను 12 మంది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పార్టీ బీఫారాలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి,వనపర్తి డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా నాయకులు అభ్యర్థులకు పార్టీ బీఫారాలను అందజేసి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గడపగడపకు తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.

## ధూప దీప నైవేద్య అర్చక సంఘం కార్యవర్గం ఎన్నిక

- జిల్లా అధ్యక్షులుగా పీ.వీ లక్ష్మీకాంతాచార్యులు





**వనపర్తి, వెలుతురు ప్రతినిధి :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చౌదర్పల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ధూపదీప నైవేద్య అర్చక సంఘం జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పీవీ లక్ష్మీకాంత ఆచార్యులు, ఉపాధ్యక్షులు నటరాజ్, ప్రధాన కార్యదర్శి ఎం. రవీంద్ర రావు, ప్రచార కార్యదర్శులు నవీనాచార్యులు, శ్రీహరి ఆచార్య, గౌరవాధ్యక్షులుగా కృష్ణమాచార్యులు, విరాట ఆచార్యులు, కోశాధికారి బాల లింగయ్య, నాగయ్య స్వామి, లక్ష్మీకాంతరావు, నారాయణరావు, దిలీప్ స్వామి, శ్రీహరి ఆచార్యులు, మండల ఇన్చార్జులు మరియు తోటి అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## 1.12 కేజీల గంజాయి పట్టివేత..

- ముగ్గురిపై కేసు నమోదు.. ఇద్దరి అరెస్ట్



**బషీర్ బాగ్ వెలుతురు 3 ఫిబ్రవరి :** నాంపల్లి బస్తీ దావఖాన సమీపంలో ఇద్దరు మహిళలు గంజాయి అమ్ముతుండగా ఎస్టిఎఫ్ ఏ టీం అంజిరెడ్డి సిబ్బంది కలిసి 1.12 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో హెచ్. బసంతి, కాంప్లె ప్రేమల అనే ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు. ఈ కేసులో మహమ్మద్ సోయల్ అనే వ్యక్తికి సంబంధం ఉండడంతో అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్టిఎఫ్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి తెలిపారు. నిందితులను గంజాయిని నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఆయన తెలిపారు.

## వెదిరె శివరాంరెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 3:** మంచాల మండలం ఆరుట్లగ్రామంలో అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెదిరె శివరాంరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొని శివరాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వే సినివాళులర్పించిన తెలంగాణ రాష్ట్రరైతుకమిషన్ చైర్మన్ కోదండరెడ్డిఅనంతరం కుటుంబ స భ్యులను ఓదార్చారు ఈకార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్ మండలంనాయకులు పంబాల బుగ్గరాములు రావులభాష వెదిరె వెంకటరమణారెడ్డి వెదిరె లక్ష్మారెడ్డి వైయస్సార్ మాధగోనిజంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూ మంచాల మండలం కన్వీనర్ పోచమోని కృష్ణ







**మంచాల వెలుతురు ఫిబ్రవరి 3:** మంచాల మండలం ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెనోటీస్ ను మధ్యాహ్నభోజన పథ కంకార్మికుల యూనియన్ ఆధ్వర్యంలోమంచాలమండల కేంద్రంలో ఎంఇఓకు ఇవ్వడం జరిగిం దిఅలాగే ఆశావర్క ర్ యూనియన్ ఆధ్వర్యంలోఆరుట్ల పిహెచ్ సి సెంటర్ లోమెడికల్ ఆఫీసర్ కు సమ్మెనోటీస్అందజేయడం జరిగింది ఈసందర్భంగా మండల కన్వీనర్ పోచమోనికృష్ణ మా ట్లాడుతూకేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టంతెచ్చేనాలుగులేబర్ కోడ్స్ ఉపసంహ రించు కో వాలనిడిమాండ్ చేశారు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త కార్మిక సంఘాలసార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల కార్మికులను భాగస్వాములు కావాలని కోరారుసామ్రాజ్యవాద బహులజాతి కంపె నీలకు అనుకూలంగా తీసుకువచ్చిన లేబర్ కోర్స్ కార్మికులు పోరాడు సాధించుకున్నఅన్ని హ క్కులను కాలరాస్తున్నాయని అ న్నారు. రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమస్యలపై ఐక్య పోరా టాలకు సిద్ధం కావాలనివారు పిలుపునిచ్చారునాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కు లను హరించడాన్నీ ఎంజిఎన్ ఆర్ ఇజిఏ చట్టాన్ని కొనసాగించాలని విత్తన సవరణ బిల్లును ఉ పసంహరించాలని ప్రభు త్వరంగ సంస్థలైన అన్నింటిని ప్రభు త్వమే కొనసాగించాలని ప్రైవేటీకర ణను ఉపసంహరించు కోవాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనా లు 26,00 0 అమలుచేయాలని సమ్మెహక్కును సంఘం పెట్టుకునే హక్కును పోరాడే హక్కును చట్టబద్ధంగా ఉంచాలని డిమాండ్ చేశారు కార్మిక వ్యతిరేక రైతుకూలీ ప్రజావ్యతిరేక విధానాలు ఉపసంహరించాలని ఫిబ్రవరి 12న జరిగే సమ్మెనుజయప్రదం చేయాలనిపిలుపు నిచ్చారుఈకా ర్యక్రమంలోఆశవర్కర్స్ యూనియన్ నాయకులు అమృత పద్మఅలివేలు తోపాటుఆశావర్కర్లు మధ్యాహ్న భోజనపథకం యూనియన్ మండల అధ్యక్షకార్యదర్శులుకల్పన సరిత తదితరులు పాల్గొన్నారు

## భార్యపై కోపంతో.. అత్తింటి వారిపై కత్తితో దాడి

*హన్మకొండ న్యూశాంపేటలో భార్యపై కోపంతో అత్త, బావమరిదిపై కత్తితో దాడి జరిగిన ఘటన కలకలం రేపింది.*




**హన్మకొండ వెలుతురు ఫిబ్రవరి 03:** భార్యాభర్తల మధ్య కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్న నేపథ్యంలో, భార్య లేని సమయంలో అత్త ఇంటికి వెళ్లి ఆమె భర్త (బావమరిది) మరియు అత్తపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో అత్త, బావమరిది తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించడంతో, క్షతగాత్రులను రోహిణి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్‌లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**రామగుండం వెలుతురు ఫిబ్రవరి 03:** సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.మద్యం మత్తులో వీధులు, రోడ్లపై అసభ్య పదజాలంతో మాట్లాడడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని,ఈ పరిస్థితులకు కళ్లెం వేసి ప్రజల భద్రతను పరిరక్షించేందుకు నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-02-2026 నుండి 01-03-2026 వరకులి అమలులో ఉంటాయని, పరిస్థితులను బట్టి ఈ కాలపరిమితిని మరింత పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహిత (దీఘీ) 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ గారు హెచ్చరించారు.

*డీజే, డ్రోన్‌లపై నిషేధాజ్ఞల పొడిగింపు*



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చిన్నపిల్లలు,వృద్ధులు, రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా మరియు శబ్ద కాలుష్యం నివారించేందుకు భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్స్ వినియోగిస్తున్నారని, అయితే కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఏ ప్రాంతంలో ఎంత స్థాయిలో మైక్ సెట్ వినియోగించాలో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు కూడా 01-02-2026 నుండి 01-03-2026 వరకులి అమలులో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (దీఘీ) 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

*రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు*

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్ 7(1), 2016, యాక్ట్ 22(1)(ఖ) నుండి (ట), 22(2)(ఖ) & (ఎ), 22(3), సిటీ పోలీస్ యాక్ట్ 1348 నం. ×౩ ఫసలీ,సెక్షన్ 30, పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం 01-02-2026 ఉదయం 6:00 గంటల నుండి 01-03-2026 ఉదయం 6:00 గంటల వరకు అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కాలంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.ఈ తరహా కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలు చూపుతూ సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించేందుకు ఒత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసు శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ గారు కోరారు.

## శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 3** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు సందర్భంగా, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ చేపట్టిన పటిష్ట భద్రతా ఏర్పాట్లను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా సాగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు మరియు అభ్యర్థులు ఎన్నికల నియమావళిని మా డల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కోల్ తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ ఎస్.హెచ్.ఓ నరహరి, రూరల్ ఇన్‌స్పెక్టర్ రామన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఎస్.ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మకు బోనా లు సందర్భంగా,ఘటం, సమరించిన గౌడ సంఘం ప్రతినిధులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 3** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఐదు రోజులపాటు జరిగిన ఊర పండగ ఉత్సవాలలో భాగంగా చివరి రోజు మంగళవారం స్థానిక గౌడ సంఘం ప్రతినిధులు ఎల్లమ్మ ఆలయం నుండి ఘటం బోనాలను కట్ట మైసమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు స్థానిక సర్పంచ్ నర్సయ్య, అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ . మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి,స్థానిక గౌడ సంఘం ప్రతినిధులు ఎల్లమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్ల సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టాలి

- రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ ఘటనలపై కమిటీ ఏర్పాటు చేయాలి
- పీడీఎస్‌యూ అధ్యక్ష, కార్యదర్శి ఎం. వెంకట్ రెడ్డి, ఏ. సాంబ



**హన్మకొండ, వెలుతురు ఫిబ్రవరి 3:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు హన్మకొండ పట్టణంలోని ఏకశిలా పార్కు సమీపంలోని జార్జిరెడ్డి భవనంలో పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పీడీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ. సాంబ మాట్లాడుతూ సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో నాణ్యతలేని, కాలం చెల్లిన ఆహార పదార్థాల వినియోగం వల్ల విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం నామమాత్రపు చర్యలకే పరిమితమవుతోందని విమర్శించారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్నప్పటికీ, సంవత్సర ఆరంభంలో తలెత్తిన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు మౌలిక వసతుల లేమితో చదువుపై దృష్టి సారించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. పేద విద్యార్థుల సంక్షేమం పేరుతో పథకాలు ప్రకటిస్తున్న ప్రభుత్వం, అవి క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా అనే విషయాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అద్దె భవనాల్లో నడుస్తున్న వసతిగృహాల్లో సరిపడ గదులు లేకపోవడం, తాగునీరు, మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయాల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రిలేకపోవడం వల్ల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై తక్షణమే కమిటీ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. వసతిగృహాల సమస్యలు వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించకపోతే ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. పవన్, ఏ. సతీష్, ఆర్. రంజిత్, సహాయ కార్యదర్శులు కే. గణేష్, జే. గణేష్, రాష్ట్ర నాయకులు అర్జున్, వంశీ, రాజు, విజయ్, వినోస్, రవి తదితరులు పాల్గొన్నారు.

4 . 02. 2026
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 240 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper

## మన సహనమే విజయానికి బాట

- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందుకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు





## బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

- వివిధ రంగాలకు కేటాయింపులపై ప్రణాళికలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

## మేడారం జాతర విజయవంతం

ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాల్లో పనిచేస్తాం

ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా జాతర పూర్తి

మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క



**హైదరాబాద్,ఫిబ్రవరి 3 వెలుతురు:** ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర

## అప్పుడు అరాచకం.. ఇప్పుడు ఆరాటం!

- నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి.. ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత నాదే
- గత పాలకుల నిర్లక్ష్యంపై మంత్రి పొంగులేటి నిప్పులు
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం



**ఏదులాపురం వెలుతురు ఫిబ్రవరి 03:** "అధికారంలో ఉన్న పదేళ్లు నిరుపేదల ఇళ్ల స్థలాల గురించి పట్టించుకోకుండా అరాచకంగా వ్యవహరించిన వారు... నేడు ఎన్నికలు రాగానే ఓట్ల కోసం ఆరాటపడుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 9, 12, 13 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షోలో ఆయన పాల్గొని విపక్షాల తీరుపై నిప్పులు చెరిగారు. గత పాలకులు పేదల సొంతింటి కలను నిర్లక్ష్యం చేశారని, ఆనాడు అర్హులైన వారికి స్థలాలు



## దేశ గోప్యతను అడ్డుకోలేరు

- వాట్సాప్ ప్రైవసీ పాలసీపై విచారణ
- ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి
- మెటా సంస్థ తీరుపై సుప్రీం ఆగ్రహం

# బీఆర్ఎస్ = భూ రాక్షసుల సమితి

- 10 ఏళ్ల పాలనలో కనబడ్డ జాగాలన్నీ కబ్జా చేశారు
- కమీషన్లు దండుకుని కేంద్ర నిధులను కూడా డైవర్ట్ చేశారు
- ఎవరి పొట్ట కొట్టాలి..... ఎట్లా పైసలు సంపాదించాలన్నదే బీఆర్ఎస్ నేతల ధ్యాస
- మళ్లీ బీఆర్ఎస్ ను గెలిపిస్తే మీ ఇండ్లను కూడా కబ్జా చేస్తారు జాగ్రత్త
- కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద పైసల్లేవు.... రిటైర్డ్ ఉద్యోగుల బెన్ ఫిట్స్ కూడా ఇయ్యక గోస పెడుతున్నరు
- వాళ్లను గెలిపిస్తే... నిధులు ఎక్కడి నుండి తెస్తారో సమాధానం చెప్పాలి
- 6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ను నిలదీయండి
- కరీంనగర్ మేయర్ పీఠాన్ని అప్పగిస్తే.... మోదీని ఒప్పించి పెద్ద ఎత్తున నిధులు తెస్తా
- కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- బండి సంజయ్ సభలకు భారీగా తరలివస్తున్న జనం...



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 03:** బీఆర్ఎస్ అంటే భూ రాక్షసుల పార్టీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కనబడ్డ జాగాలన్నీ కబ్జా చేసి దోచుకుతిన్నారని మండిపడ్డారు. కరీంనగర్ లో భూకబ్జాలు చేసి ప్రజలను అరిగోస పెట్టిన 46 మంది బీఆర్ఎస్ నాయకులను జైలుకు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. పొరపాటున బీఆర్ఎస్ ను గెలిపిస్తే.... మీ ఇండ్లను కూడా కబ్జా చేసి పుస్తెల తాడును కూడా దోచుకుంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, నన్ను కోసినా డబ్బులు రావని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే... మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి నిధులు ఎక్కడి నుండి తెస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయకుండా నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం వస్తే నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున కరీంనగర్ లోని కోతిరాంపూర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. మాజీ మేయర్ సునీల్ రావుతోపాటు 9, 39, 40 డివిజన్ల అభ్యర్థులు బండారు గాయత్రి, పసుపులేటి శివానందం, కాసర్ల లక్ష్మీ నర్సవ్వ హాజరయ్యారు. ఈ మూడు డివిజన్ల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. సంజయ్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు.... కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.1500 కోట్లు తీసుకొచ్చిన. నేను ఏం అభివృద్ధి చేశాను? ఏయే పనులు చేశానో ఆ వివరాలతో బుక్ లెట్ కొట్టించి ఇంటింటికీ పంపుతున్నా... ఈ బుక్ లో ఉన్న వివరాలు తప్పయితే నాపై కేసు పెట్టుకోవచ్చని సవాల్ చేస్తున్నా..... బీఆర్ఎస్, కాంగ్రెస్ నిజంగా



## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

- ఉచితాలను ప్రకటించడానికి కాదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

- రైతులతో ముఖాముఖి ముచ్చటించిన మంత్రి
- యూరియా యాప్ పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
- తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులు
- ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి



**హైదరాబాద్,ఫిబ్రవరి 3 వెలుతురు:** రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, , దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో




## రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ హామీ

రోడ్డు ప్రమాదాలను నివారించేలా అవగాహన

ప్రతిజ్ఞ వెబ్‌సైట్ ప్రారంభంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి3 వెలుతురు:** రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్‌ను సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభించారు. ఇది తెలంగాణలో బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన సంస్కృతిని నిర్మించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. పౌరులు, తల్లిదండ్రులను

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

- నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది
- తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీకి చెల్లుచీటీ
- ఎక్స్ వేదిగా కెటిఆర్ విమర్శలు




**హైదరాబాద్,ఫిబ్రవరి 3 వెలుతురు:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2

## వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి

గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయం

ఒప్పందాన్ని స్వాగతించిన సిఎం చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి 3 వెలుతురు:** అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ఒక చారిత్రక మైలు రాయి అని సీఎం చంద్రబాబు అన్నారు. దీన్ని విజయవంతంగా పూర్తిచేసినందుకు ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. టారిఫ్‌లను 18శాతంకు తగ్గించడం ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇది నిరంతర గ్లోబల్ వృద్ధికి దోహదపడే దూరదృష్టి నిర్ణయమని చెప్పారు. మోదీ నాయకత్వంలో భారత్ ఒక గ్లోబల్ ఆర్థిక శక్తిగా తన స్థానం మరింత పటిష్ఠం చేసుకుంటోందన్నారు. ఈ ఒప్పందం భారత ఎగుమతుల పోటీ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందని చెప్పారు. ముఖ్యంగా ఏపీలోని యువత, రైతులకు విస్తృత అవకాశాలను సృష్టించనుందని చంద్రబాబు పేర్కొన్నారు.భారత్ – అమెరికాల మధ్య కుదిరిన చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని చంద్రబాబు నాయుడు స్వాగతించారు. ఈ ఒప్పందం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి చారిత్రాత్మక మైలురాయి అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ ఒప్పందం కుదరడంపై సీఎం హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



## కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు

- కల్తీ సంగతి తెలిసీ మౌన్గా వైకాపా పాలకులు
- సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే తొక్కిపెట్టారు
- కేబినేట్ వివరాలను వెల్లడించిన మంత్రులు

**అమరావతి,ఫిబ్రవరి 3 వెలుతురు:** కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో కలిసి పయ్యావుల మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు పక్కనపెట్టి మరీ తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. తిరుమల లడ్డూలో వాడే నెయ్యిలో కల్తీ జరుగుతోందని తెలిసినా గత వైకాపా పాలకులు మౌనంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022లో వైకాపా హయాంలో వచ్చిన సీఎఫ్‌టీఆర్ నివేదికను కావాలనే

## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

- మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు
- ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది
- అమెరికా ట్రేడ్ డీల్‌పై రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 వెలుతురు:** అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల

# సంపాదకీయం.. ఎపిలో కల్తీ నెయ్యి మంటలు !



తిరుమల కల్తీ నెయ్యి రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి. విమర్శలు, ప్రతి విమర్శలు కాస్తా దాడుల వరకు పోయాయి. పరస్పర విమర్శలు కూడా హద్దులు దాటాయి. ఇళ్లను తగులబెట్టడం, ఇళ్లపై దాడులు చేయడం వంటి దారుణాలు చూస్తున్నాం. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలాంటివి చూశాం. ఇప్పుడు చంద్రబాబు పాలనలోనూ ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ఫరవాలేదు. కానీ దాడులకు తెగించడం మాత్రం సరికాదు. జోగిరమేశ్ ఇంటిపై పెట్రో బాంబు విసిరి తగులబెట్టే యత్నం చేయడం వాంఛనీయం కాదు. అలాగే అంబటి రాంబాబు ఇంటిపైనా దాడిచేసి కారును, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. గతంలో నెల్లూరు జిల్లాలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపైనా దాడికి తెగించారు. ఇదంతా ప్రజాస్వామ్యంలో వాంఛనీయం కాదు. ఇలాంటి దాడులతో ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో కూటమి నేతలు చెప్పాలి. ఓ రకంగా చెప్పాలంటే తిరుమల లడ్డూకు సంబంధించి కల్తీనెయ్యి సరఫరా వ్యవహారంలో తాజాగా సిబిఐ ఇచ్చిన నివేదక ఆజ్యం పోసిందని చెప్పాలి. కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినట్లుగా వైసిపి నేతలు చేస్తున్న ప్రచారం కూడా పరాకాష్టకు చేరింది. తిరుమల దేవదేవుడిని మోసం చేయడంలో అందరూ ముందున్నారు. తిరుమల శ్రీవారిని దోచుకునేందుకు అందరూ ప్రయత్నించారు. దేవుడి డబ్బుపై కన్ను పడిన వైకాపా అక్కడ చేయని ఘోరం లేదు. ఇకపోతే కల్తీనెయ్యిపై విచారణ సాగుతోంది. సిట్ అన్నింటిని పరిగణించి దర్యాప్తు చేస్తోంది. తాజాగా ఇవో అనిల్ కుమార్ సింఘాల్‌ను కూడా బదిలీ చేశారు. అయితే ఈ వ్యవహారంలో పరస్పర దూషణలు, దాడుల వరకూ వెళుతున్న తీరు మాత్రం సభ్యసమాజం సిగ్గుపేడేలా చేసింది. అసలు కల్తీ తీవ్రతపైన సిబిఐ వెల్లడించిన విస్తృతాంశాలను వదిలేసి ఒక్క అంశమే తీసుకుని తాము నిర్ధోషులమని చెప్పుకోవడానికి వైసిపి నేతలు రెచ్చిపోయి చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీసిందని చెప్పాలి. అలాగే మాజీ సిఎం జగన్ కూడా తిరుమల వ్యవహారాన్ని చాలా చిన్నదిగా చేసి మాట్లాడిన తీరు కూడా సగటు భక్తుడి మనోభావాన్ని దెబ్బతీసింది. ఈ రెండు పార్టీల కుమ్ములాటల్లో ప్రజాసమస్యలన్నీ పక్కదోవ పట్టడం రోజూ చూస్తున్నాం. రాష్ట్రంలో ఎవరు అధికారంలో వున్నా అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఇది సహజంగా మారింది. కానీ కల్తీ నెయ్యి అంశం మాత్రం భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నది నిజం. వేలకోట్లకు అధిపతిగా ఉన్న దేవదేవుడి లడ్డూ ప్రసాందం కల్తీనెయ్యితో తయార య్యిందన్న వార్త ఇప్పటికీ జీర్ణించుకోలేనిదిగా మారింది. గతంలో ఆనాటి ప్రధానార్చకులు రమణదీక్షితులు పింక్ డైమండ్లు మాయం అయ్యాయని అన్నారు. ఆలయ భూములు, పూజా పద్ధతులు, నియామకాలతో సహా చాలా సమస్యలు వివాదం అయ్యాయి. వైకాపా హయాంలో తిరుమల పవిత్రతను దెబ్బతీయడం వంటి ఆరోపణలు ముందుకొచ్చాయి. 2024 మేలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి తొలిసారి తిరుమల సందర్శనలోనే అన్నీ ప్రక్షాళన చేస్తానని ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా శ్యామలరావును నియమించారు. ఆ తరవాత తిరుమల లడ్డూ కోసం ఉపయోగించే నెయ్యిలో 'జంతువుల కొవ్వును వాడే పరిస్థితికి వచ్చారని' ఆరోపించడంతో దుమారం చెలరేగింది. జంతువుల కొవ్వు, పంది కొవ్వు కలిసినట్టు తేలిందని ప్రకటించడమేగాక టిటిడి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై ప్రభుత్వం సిట్‌ను నియమించడం, నెలాఖరుకల్లా సిట్ రంగంలోకి దిగి దర్యాప్తు మొదలెట్టడం జరిగి పోయాయి.

ఈ క్రమంలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చంద్రబాబు నియమించిన సిట్‌తో కాకుండా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. విచారణ జరిపిన సుప్రీం కోర్టు ఏ దర్యాప్తు లేకుండా లడ్డూలో కొవ్వు కలిసిందని ఆరోపించి భక్తుల మనోభావాలను దెబ్బ తీయడమేమిటని తీవ్రంగా ఆక్షేపించింది. దేవుడిని రాజకీయాల్లోకి లాగవద్దని హితవు చెప్పింది. సిబిఐ మొత్తం 12 రాష్ట్రాల్లో అనేక మందిని విచారించింది. ఛార్జిషీటులో 36 మందిని నిందితులుగా పేర్కొంది. ఉత్తరాఖండ్‌లోని భోలే బాబా డెయిరీ నడిపే విపిన్ జైన్, పోమిల్ జైన్‌లను ప్రధాన కారకులుగా తేల్చింది. మొత్తం మీద రాజకీయంగా పాలక పార్టీలు ఏవైనా కొండ మీద అవినీతి సాగుతున్నదని దీన్నిబట్టి తెలుస్తున్నది. నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, అసలది నెయ్యి కాదని తేల్చి చెబుతూనే కొవ్వు కలిపారనడానికి ఆధారం లేదని సిబిఐ నిర్ధారించడంతో యుద్ధం మొదలయ్యింది. తాము పరిశీలించిన నమూనాలలో నిజమైన నెయ్యి చాలా తక్కువగా వుందనీ, పామాయిల్, పామ్‌స్టెరైన్, ఇతర కృత్రిమ పదార్థాలు రసాయనాలు కలిపారని స్పష్టం చేసింది.

కొవ్వు కలిపినట్టు చెప్పే అవకాశాలు దాదాపు లేవని, పంది కొవ్వు కలిపిన ఛాయలు అసలే లేవని పేర్కొంది. భోలే బాబా డెయిరీ పాలు, నెయ్యి సేకరించిన దాఖలాలే లేవనీ, మొత్తం కల్తీ కృత్రిమ నెయ్యి తతంగమేనని దీంతో స్పష్టమయ్యింది. ఇదే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్న రీతిలో ఎగిరి గంతేసిన వైసిపి నేతలైతే జగన్‌తో సహా తమ తప్పే లేనట్టు మాట్లాడుతున్నారు. ప్రాయశ్చిత్త హోమాలు, ఆలయ సందర్శనలు చేపట్టారు. ఫ్లెక్సీల పంచాయితీలు తిట్ల స్థాయికి దిగజారుతున్నాయి. నెయ్యిలో కొవ్వు లేదన్నది నిజమేగానీ, అందులో రసాయనాలు కలిపి నెయ్యి పేరిట 200 కోట్ల రూపాయల పైన సరఫరా చేయడం మాత్రం నిజం అన్నది ఇక్కడ గమనించాలి. కల్తీ జరిగిందన్నది కూడా నిజం. ఎవరు అధికారంలో ఉన్నా తిరుమలలో దారుణాలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ రాజకీయ విమర్శలను పరాకష్టకు చేర్చాయి. చివరాఖరుకు దాడుల వరకు వెళ్లాయి. ఇలాంటివి జరగడం సరికాదు. రేపు మరొకరు అధికారం లోకి వస్తే మరిన్ని దాడులు జరగవని చెప్పలేం. అందువల్ల ఇలాంటి దాడి రాజకీయాలను తిప్పి కొట్టాల్సిందే. ప్రజలు ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

## సీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం

**- రేవంత్ రెడ్డి విమర్శలపై మండిపడ్డ హరీష్ రావు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 3( వెలుతురు):** కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు మండిపడ్డారు. హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదు.. రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు. అమెరికా వెళ్లి హార్వర్డ్ లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోలేదు. కనీస సంస్కారం రాలేదు. చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు హైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై హితబోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే, అదే వేదికపై రేవంత్ రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల ద్వారానే బయటపెట్టుకున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారు. విద్వేష రాజకీయాలకు, నరంలేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతి పితనే. రేవంత్ రెడ్డినాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుందన్నారు. ఉద్యమకారుల పైకి తుపాకి ఎక్కుపెట్టిన నీకు ఉద్యమకారుల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు, కేసులతో నిరంకుశంగా వ్యవహరిస్తున్న నీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అని ఘాటు విమర్శలు చేశారు. అధికారాన్ని ప్రజల బాగు కోసం కాకుండా, ప్రతిపక్షాలపై రాజకీయ కక్షల కోసం వినియోగిస్తున్న నీకు అధికార దుర్వినియోగం గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అన్నారు. లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి అయిన నీకు ఇవన్నీ ఎలా తెలుస్తాయి..? ఎలా అర్థం అవుతాయి రేవంత్ రెడ్డి..? నువ్వు అమెరికాలోని హార్వర్డ్ వెళ్లినా, అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు, నోటి మురికి పోదు అన్నది సుస్పష్టమైందని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

## ఎకరా భూమి కోసం దారుణం

**- సవతితల్లి, సోదరుడి దారుణహత్య**

**- హత్యలతో గ్రామంలో తీవ్ర విషాదం**



**అనంతపురం,ఫిబ్రవరి 3( వెలుతురు):** అనంతపురం జిల్లాలోని శింగనమల మండలం తరిమెల గ్రామంలో దారుణ ఘటన జరిగింది. ఆస్తి వివాదాల నేపథ్యంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అత్యంత అమానుషంగా హత్యకు గురయ్యారు. తరిమెల గ్రామానికి చెందిన నల్లప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. నల్లప్ప మరణించిన తర్వాత ఆయనకు సంబంధించిన ఆస్తి పంపకాల విషయంలో మొదటి భార్య పిల్లలకు, రెండవ భార్యకు మధ్య గత కొంతకాలంగా తీవ్ర వివాదాలు నడుస్తున్నాయి. ఈ వివాదాలే ఇప్పుడు హత్య వరకు దారితీశాయి. నల్లప్ప రెండవ భార్య యల్లమ్మ(38) స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్నారు. యల్లమ్మ సహా ఆమె కుమారుడు చిన్నా(22)లను దారుణంగా చంపేశారు. కొద్ది కాలం నుండి ఆ ఎకరా పొలంలో మాకూ సగం కావాలంటూ పెద్ద భార్య లక్ష్మీదేవి కొడుకులు ఇద్దరు ఎల్లమ్మతో గొడవ పడుతుండేవారు. ఆ గొడవల వల్ల సోమవారం అర్ధరాత్రి సమయంలో ముందస్తు ప్లాన్‌తో ఎల్లమ్మ ఆమె కొడుకు చిన్న ఇద్దరు ఇంటిలో నిద్రిస్తున్నప్పుడు ఒక్కసారిగా లక్ష్మీదేవి కొడుకులు ఓంకార్, జగజ్జీవన్ ఇద్దరూ వేటకొడవళ్ళతో వచ్చి ఎల్లమ్మ కొడుకును నరికారు. ఎల్లమ్మను వెంటాడి ఆమె తల నరికి తలను తీసుకొని గ్రామంలో ఉన్న నాగుల కట్ట మీద పెట్టి ఎవరైనా రండిరా ..! అంటూ పెద్దగా కేకలు వేస్తూ లక్ష్మీదేవి కుమారులు రెచ్చిపోవడంతో గ్రామ ప్రజలు భయపడి ఇంటిలో నుంచి బయటికి ఎవరు కూడా రాలేకపోయారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి గాలిస్తున్నారు. మొదటి భార్య కుమారులే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాథమిక సమాచారం. భూమి లేదా ఇతర ఆస్తుల పంపిణీలో తలెత్తిన ఘర్షణలే ఈ జంట హత్యలకు ప్రధాన కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల విచారణ ప్రకారం.. హత్య సమాచారం అందిన వెంటనే పోలీసులు తరిమెల గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈ రెండు హత్యలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ కలహాలు ప్రాణాలు తీసే స్థాయికి వెళ్లడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్తి కోసం కనికరం లేకుండా ప్రాణాలు తీయడం సమాజంలోని నైతిక విలువల పతనాన్ని సూచిస్తోంది. ఆస్తి తగాదాల నేపథ్యంలోనే ఈ హత్యలు జరిగినట్లు ప్రాథమికంగా తేలిందని పోలీసులు వెల్లడించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని జిల్లా పోలీసులు తెలిపారు.

## మరోమారు ఝులక్ ఇచ్చిన పసిడి ధరలు

**- తగ్గినట్లే తగ్గి పెరిగిన బంగారం, వెండి రేట్లు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 3( వెలుతురు):** తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. యూఎస్ ఫెడ్‌కు కొత్త ఛైర్మన్ నియామకం, సీఎంఈ మార్జిన్‌ను పెంచడం, గరిష్ఠాల వద్ద భారీ ప్రాఫిట్ బుకింగ్ కారణంగా ఈ రెండు లోహాల ధరలు భారీగా పతనమైన సంగతి తెలిసిందే. దీన్ని అవకాశంగా తీసుకుని మదుపర్లు దీర్ఘకాలిక వ్యూహంతో కొనుగోళ్లకు దిగడంతో వీటికి మళ్లీ డిమాండ్ ఏర్పడింది. దీంతో అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ఔన్సు 4,887 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 85.98 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో దేశీయంగానూ ఈ రెండు లోహాల ధరలు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 గ్రాముల మేలిమి పసిడి ధర 1.56 లక్షల వద్ద కొనసాగుతుండగా.. కిలో వెండి ధర రూ. 2.74 లక్షలు పలుకుతోంది. సోమవారం ధరలతో పోలిస్తే బంగారం దాదాపు రూ.6 వేలు పెరగ్గా.. వెండి రూ. 20 వేలకు పైగా పెరిగింది. కమొడిటీల ట్రేడింగ్ జరిగే ఎంసీఎక్స్‌లోనూ 10 గ్రాముల బంగారం ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ. 1.51 లక్షల వద్ద ట్రేడవుతుండగా.. కిలో వెండి రూ. 2.60 లక్షల వద్ద కొనసాగుతోంది.

## జీవన్ రెడ్డి వర్గీయులకు మొండిచేయి

**- జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ అనుచరులకు పెద్దపీట**

**- కాంగ్రెస్ తీరుతో మరోమారు తీవ్ర అసంతృప్తిలో జీవన్ రెడ్డి**



**జగిత్యాల,ఫిబ్రవరి 3( వెలుతురు):** జగిత్యాల జిల్లాలో మున్సిపల్ టిక్కెట్ల కేటాయింపు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కనున్నల్లోనే కేటాయించారు. ఆయన సూచించిన వారికే టిక్కెట్లు దక్కాయి. దీంతో కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మోమారు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల టికెట్ల పంపిణీ విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సీట్ల పంపకంలో.. తన గొంతు కోశారని, కాంగ్రెస్ అధిష్ఠానం తన వర్గానికి న్యాయం చేయలేదని అనుచరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే ఎం.సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించి నట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచినట్లు తెలుస్తోంది. మరోవైపు ఏడాదిన్నర కాలంగా సంజయ్ కుమార్, జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనే ఘాటుగా విమర్శించారు. ఇప్పుడు టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్టు తెలుస్తోంది. మున్సిపాలిటీ టికెట్ల కేటాయింపులో జీవన్ రెడ్డి రియాక్షన్‌పై జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ వద్ద భద్రతా ఏర్పాట్లు పెంచారు పోలీసులు. కాంగ్రెస్ పార్టీలో జీవన్ రెడ్డి భవిష్యత్తు క్లైమాక్స్‌కు చేరుకుందనే చర్చలు జోరుగా వినిపిస్తున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో జమాఖర్చులపై నిఘా

**- ప్రతిపైసనూ లెక్కించనున్న అధికారులు**




**నిజామాబాద్,ఫిబ్రవరి 3( వెలుతురు):** మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం సోమవారం జరిగింది. మంగళవారం ఉపసంహరణలకు చివరి తేదీ కావడంతో ఎవరు బరిలో ఉన్నారన్నది ప్రకటించనున్నారు. పోలింగ్ ఈనెల 11న జరుగనుండగా మంగళవారం నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్దులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ఖర్చును నిశితంగా తనఖీ చేస్తారన్న విషయాన్ని ప్రతీ అభ్యర్థి గుర్తుంచుకోవాలని అధికారులు సూచించారు. ఖర్చు రిజిస్టర్‌ను నిర్వ హిస్తున్నారా? ప్రతీ ఖర్చుకు బిల్ లేదా రశీదు ఉందా? ఖర్చు పరిమితి దాటిందా? పార్టీ చేసిన ఖర్చు మీ ఖర్చులో చూపించారా?, సోష ల్ మీడియా ఖర్చు చేపించారా? ప్రచారానికి ఎన్ని వాహనాలు వాడుతున్నారు? అనుమతి తీసుకున్నారా? వాహనాలపై ఫ్లెక్సీలు అనుమతి మేరకే ఉన్నాయా? ర్యాలీలు, రోడ్ షోలు అనుమతి తీసుకున్నారా? తదితర వాటిని తనిఖీ చేస్తారు. కనుక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నికల సంఘం నిర్దేశిరచిన నియమ నిబంధనలను తూ.చ. తప్పక పాటించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే ఉండడంతో బరిలో నిలిచన అభ్యర్థులు హైరానా పడుతున్నారు. మరోవైపు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితిపై ఎన్నికల అధికారులు లెక్కింపు చేపట్టనున్నారు. పార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. నగర పంచాయతీలకు రూ. 2లక్షలు, గ్రేడ్3 మున్సిపాలిటీలకు రూ. 3లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు రూ. 4లక్షల వరకు, గ్రేడ్1 మున్సిపాలిటీలకు రూ. 5లక్షల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవచ్చు. ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సోషల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30 రోజులలోపు రిజిస్టర్ తప్పక కూపించాలి. ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసే, భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏమీ ఉండదు. స్వతంత్ర అభ్యర్థికీ అదే పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు కచ్చితంగా లెక్కలోకి వస్తుంది.

## వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి

సుంకాలను 18 శాతానికి తగ్గించడం ద్వారా ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని సీఎం పేర్కొన్నారు. నిరంతరం ప్రపంచ వృద్ధిని కాంక్షించేలా ఈ దార్శనిక నిర్ణయం ఉందని వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థికశక్తి కేంద్రంగా తన పాత్రను సుస్థిరం చేసుకుంటోందన్నారు సీఎం. భారత ఎగుమతుల్లో పోటీతత్వాన్ని గణనీయంగా పెంచేలా ఒప్పందం ఉందన్నారు.

## ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్ ÷ల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు,వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, మధ్యవర్తుల బెడద తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల అవసరాల మేరకు అంశాలను ముందుగానే నిర్ణయించాలని అధికారులకు సూచించారు. నిర్ణయించిన అంశాలకు అనుగుణంగా రైతుల అనుభవాలు, విజయగాథలను క్షేత్రస్థాయిలో పొలాల నుంచే ప్రత్యక్షంగా ఇతర రైతులు చూసేలా ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతున్న తీరును, రైతులకు చేరువయ్యేలా అధికారులు, శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు. అదే సమయంలో రైతుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, ఎక్కువ సంఖ్యలో రైతులు పాల్గొనేలా ముందస్తు ప్రచారం, సమన్వయం చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు రైతు నేస్తం వేదిక మరింత బలోపేతం కావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో దక్కాల్సిన నిధులపై కార్యాచరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి 3 వెలుతురు:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026 -27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో రాష్ట్రానికి దక్కాల్సిన నిధులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి అత్యధిక నిధులు పొందేలా ప్రణాళిక బద్దంగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సి.ఎస్.ఎస్ క్రింద ఐదు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ లో ప్రతి పాదించిందని, దీనిలో భాగంగా 15 శాతం జనాభా ఉన్న తెలంగాణాకు కనీసం రూ. 25 వేలకోట్లు రావాల్సి ఉందని స్పష్టం చేసారు. ఈ కేంద్ర బడ్జెట్ లో ఫార్మా, రంగ అభివృద్ధి, సెమి కండక్టర్ తయారీ, వ్యవసాయ రంగంలో పలు అంశాల అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చారని, ఈదిశగా తగు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సూచించారు. ఖమ్మం, వరంగల్ కరీంనగర్ జిల్లాను కలుపుతూ టెంపుల్ కారిడార్ అభివృద్ధికి అవకాశం అందని, దీనిలో భాగంగా వరంగల్ లో మామునూరు ఎయిర్ పోర్ట్ కూడా వస్తున్నందున ఈ జిల్లాల్లో టూరిజం, పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధి కి గణనీయమైన అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రానికి మరో పది వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని ఈ విషయంలో సంబంధిత శాఖల కార్యదర్శులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. 16 ఆర్థిక కమిషన్ లోభాగంగా 2011 జనాభా ప్రాతిపదికపై నిధుల మంజూరు ఉంటుందని, దీనితో పాటు డెమోగ్రాఫిక్ ఏరియా, పథకాల అమలు సామర్థ్యం, నిధుల వినియోగం లాంటి ప్రాతిపదికలపై కూడా నిధుల కేటాయింపు ఉంటుందని వివరించారు. ప్రధానంగా అభివృద్ధి ఆధారిత ఇండికేటర్ల ప్రాతిపదిక ప్రకారం నిధుల కేటాయింపుకు ప్రాధాన్య నిచ్చారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ. ఆనంద్, వికాస్ రాజ్, సంజయ్ కుమార్, జయేష్ రంజన్, సవ్య సాచి ఘోష్, అహ్మద్ నదీమ్, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, నవీన్ మిట్టల్, ఎన్. శ్రీధర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

హైదరాబాద్,ఫిబ్రవరి 3 **వెలుతురు**:

ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్ లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## దేశ గోప్యతను అడ్డుకోలేరు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 వెలుతురు:**

ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటాపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు. 2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. ఈ పాలసీపై దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

## కల్తీ లడ్డూ వ్యవహారంలో నివ్వెరపోయే నిజాలు

తొక్కిపెట్టారని మండిపడ్డారు. నిబంధనలు సడలించి మరీ అక్రమాలకు గేట్లు తెరిచారని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా తప్పు చేసినందున రిపోర్టులో ఉన్నవారందరికీ నేరంలో భాగం ఉందని అభిప్రాయపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించినట్టు చెప్పారు. తిరుమలలో ఇన్ని తప్పులు జరుగుతుంటే గత ప్రభుత్వ పెద్దలు ఎందుకు మౌనంగా ఉన్నారని పయ్యావుల ప్రశ్నించారు. ఈ తప్పుల్లో వారు భాగస్వాములుగా ఉన్నారని ఆధారాలు చెబుతున్నాయన్నారు. సీఎఫ్‌టీఆర్ఐ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నివేదిక సూచనల మేరకు చర్యలు తీసుకోని వారిని ఏమనాలని అన్నారు. కల్తీ నిర్ధారణ పరీక్ష వద్దనగానే సడలింపు ఇవ్వటం నేరాన్ని ప్రోత్సహించటమే అన్నారు. ఏ నేపథ్యంలో సీఎం చంద్రబాబు మాట్లాడారో గ్రహించాలి. లడ్డూల్లో కొబ్బరి, పందికొవ్వు, పామాయిల్, ఫిష్ ఆయిల్ ఉన్నట్టు ఎన్‌డీడీబీ నివేదిక ఇచ్చింది. ల్యాబ్ నివేదికలోని సమాచారం ప్రకారమే సీఎం మాట్లాడారు. తెలిసిన వాస్తవాలను సీఎం ప్రజల ముందు పెట్టాలా? వద్దా? తితిదే ప్రక్షాళనలో భాగంగా ఈవోగా శ్యామలరావును నియమించారు. నమూనాలను సీఎఫ్‌టీఆర్ఐకి అప్పటి ఈవో పంపించారు. 2022లో నివేదిక ఇస్తే దాన్ని సరిచేయకుండా ముందుకెళ్లారు. పాలసేకరణలో 3 నిబంధనలు పెట్టారు. 4లక్షల లీటర్ల పాలు సేకరించే సంస్థగా ఉండాలని నిబంధన ఉంది. సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న భోలే బాబా డెయిరీకి వెళ్లారు. నకిలీ పత్రాలతో టెండర్లలో పాల్గొన్నారని తెలిసినా మౌనం వహించారు. చుక్కపాలు లేకుండా నెయ్యి చేయడంపై ప్రజల్లో చర్చ జరగాలి. నేరంలో భాగస్వాములపై చర్యలు తీసుకునేందుకే విచారణ కమిషన్. బ్రిటీష్ పాలకులు, నిజాం కూడా తిరుమల వ్యవస్థలోకి చొరబడలేదని పయ్యావుల అన్నారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో పారదర్శకత కోసమే ప్రభుత్వ ప్రయత్నం తప్ప.. రాజకీయ కోణం ఇందులో లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తిరుమల శ్రీవారి పవిత్రత కాపాడే ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. తిరుమల లడ్డూలో కల్తీని వైకాపా సమర్థిస్తోందా అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నించారు. 250కోట్ల అవినీతి కోసం భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని మండిపడ్డారు. హిందూధర్మం మూలాలను దెబ్బతీసే విధంగా వైకాపా చర్యలు ఉన్నాయని దుయ్యబట్టారు.

## మన సహనమే విజయానికి బాట

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3 వెలుతురు:**

ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు.భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు.

వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటు న్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

## మేడారం జాతర విజయవంతం

ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మేడారం మహాజాతర అత్యంత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగియడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గత జాతరల కంటే మెరుగైన ఏర్పాట్లు చేశామని, అమ్మవార్ల ఆశీస్సులతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఆమె కొనియాడారు. ఈ ఏడాది జాతర అంచనాలకు మించి జరిగిందని మంత్రి తెలిపారు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా హైక్లాస్ పీపుల్ కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఆమె పేర్కొన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో 'తిరుగు జాతర' నిర్వహణతో ఈ వేడుకలు పూర్తిస్థాయిలో ముగుస్తాయని వెల్లడించారు. జాతర ఏర్పాట్లపై కొంతమంది కావాలనే విష ప్రచారం చేశారని సీతక్క మండిపడ్డారు. ముఖ్యంగా ఒక చిన్న దొంగతనం ఘటనను భూతద్దంలో చూపిస్తూ, జాతర ఏర్పాట్లు విఫలమయ్యాయనే రీతిలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, వాస్తవ పరిస్థితులను గమనించిన ప్రతిపక్ష నాయకులు సైతం ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించడం సంతోషకరమని ఆమె అన్నారు. జాతరలో మంత్రి సీతక్క చేసిన నృత్యంపై వచ్చిన వ్యాఖ్యలకు ఆమె దీటుగా సమాధానమిచ్చారు. మా ఆదివాసీ సంస్కృతిలో నృత్యం అనేది ఒక భాగం. విదేశాల నుంచి వచ్చేవారు కూడా మా నృత్యాలను ఇష్టపడి చేస్తున్నారు. అలాంటప్పుడు మా సొంత గడ్డపై, మా సంస్కృతిలో భాగంగా నేను నృత్యం చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ఇది తన మూలాలకు, ప్రజలకు ఇచ్చే గౌరవమని స్పష్టం చేశారు. వచ్చే జాతర నాటికి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మేడారం చుట్టుపక్కల ఉన్న రోడ్లను వెడల్పు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, త్వరలో రాబోయే గోదావరి పుష్కరాల గురించి ములుగు జిల్లా పరిధిలో చేపట్టాల్సిన పనులపై అధికారులతో త్వరలోనే సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ హామీ

రోడ్డు భద్రతకు స్పృహతో కట్టుబడి ఉండేలా ప్రోత్సహించడం, ప్రాణాలను రక్షించడం ఉమ్మడి బాధ్యత అని సురక్షితమైన అలవాట్లు ఇంట్లోనే ప్రారంభమై ప్రతి రహదారిపై కొనసాగుతాయని గుర్తించడం రవాణా శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు వినియోగదారులలో క్రమశిక్షణ, అవగాహన, బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహించే దార్శనికతను పునరుద్ఘాటించారు. పౌరులు ట్రాఫిక్ నియమాలను పాటించడానికి మరియు రోడ్డుపై ఉన్న ప్రతి జీవితాన్ని గౌరవించడానికి పౌర ప్రతిజ్ఞను తీసుకోవచ్చు, తల్లిదండ్రులు తల్లిదండ్రుల ప్రతిజ్ఞను ఉదాహరణగా తీసుకొని, పిల్లలలో సురక్షితమైన అలవాట్లను రూపొందించవచ్చు. ఈ చొరవ రోడ్డు భద్రత అంటే కేవలం అమలు మాత్రమే కాదని, కుటుంబాలు, పిల్లలు మరియు తెలంగాణలోని ప్రతి తోటి పౌరుడికి సమిష్టి వాగ్దానం అని గుర్తు చేస్తుంది.ఇది రోడ్డు భద్రతకు ప్రభుత్వం యొక్క బలమైన సంస్థాగత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ..విద్యార్థులకు తల్లిదంత్రులతో ఉన్న బంధాన్ని రవాణా శాఖ రోడ్డు భద్రతకు ఉపయోగించుకోవడానికి ఈరోజు రవాణా శాఖ రోడ్డు భద్రత ప్రతిజ్ఞా వెబ్‌సైట్ ప్రారంభించిందిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రతిజ్ఞ రాబోయే కాలంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించి కారణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు నిబంధనల పాటిస్తామని ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర అగ్రిమెంట్ ద్వారా విద్యార్థులతో ఉన్న వారి బాండింగ్ తో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ఆకాక్షించారు.ఇది ఆ÷-లనైన్ లో క్షేత్ర స్థాయిలో ప్రతి మోటార్ వెహికిల్ ఉన్న వారి దగ్గరకు తీసుకుపోయి రవాణా శాఖ అధికారులు పెద్ద ఉద్యమంలో తీసుకుపోవాలి.కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య,రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యుడు నవీన్ పె÷-టటెం తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక




పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

# త్వరలో ట్రాఫిక్ నిఘాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యాక్సీలు, డెలివరీ వాహనాలపై ప్రత్యేక కన్ను!

**కువైట్ సిటీ వెలుతురు ఫిబ్రవరి 03:**
రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి మరియు ట్రాఫిక్ నిబంధనలను మరింత కఠినతరం చేయడానికి ట్రాఫిక్ విభాగం సరికొత్త సాంకేతికతను ప్రవేశపెట్టనుంది. ట్యాక్సీలు, డెలివరీ వాహనాలు , రెంటల్ కార్లు మరియు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాల కదలికలను పర్యవేక్షించడానికి త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారిత ఎలక్ట్రానిక్ నిఘా వ్యవస్థను అమలు చేయనున్నట్లు జనరల్ ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ బ్రిగేడియర్ ఖలీద్ అబ్దుల్లా అల్-అద్వానీ ప్రకటించారు.




ఈ కొత్త వ్యవస్థ విశేషాలు:
తక్షణ జరిమానాలు: ఈ స్మార్ట్ సిస్టమ్ ద్వారా వాహనదారులు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వెంటనే ఆటోమేటిక్‌గా ఇ-మొబైల్ ద్వారా చలాన్లు జారీ చేయబడతాయి.
క్రమశిక్షణే లక్ష్యం:
రోడ్లపై వాహనదారుల ప్రవర్తనను పర్యవేక్షించడం ద్వారా ప్రమాదాలను తగ్గించి, ప్రజల భద్రతను పెంచడమే ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశ్యం.
నేరాల నియంత్రణ:
ఈ నిఘా వ్యవస్థ కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలకే పరిమితం కాకుండా, సమాజంలో ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి మరియు నిందితులను పట్టుకోవడానికి భద్రతా దళాలకు సహాయకారిగా ఉంటుంది.
స్థానికులకు డెలివరీ రంగంలో అవకాశం:
నిన్న ఉదయం జరిగిన 'నేషనల్ ఫోరమ్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ స్మార్ట్ సర్వీసెస్' సమావేశంలో బ్రిగేడియర్ అల్-అద్వానీ మాట్లాడుతూ.. భవిష్యత్తులో స్థానిక పౌరులను (జఊఅఓవఅం) కూడా ఆహార పదార్థాలు మరియు వినియోగ వస్తువుల డెలివరీ అప్లికేషన్లలో భాగస్వామ్యం చేయనున్నట్లు వెల్లడించారు.
ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల సమన్వయంతో రవాణా వ్యవస్థను మరింత ఆధునీకరించే దిశగా ఈ అడుగులు వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# రాహుల్ గాంధీ నరవణే పుస్తకంపై చేస్తున్న చర్చను అడ్డుకోవడం దేశ భద్రతకు ప్రమాదం

**- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**
మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవణే పుస్తకంపై చర్చ కోరిన ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి చేయడమే కాక దేశ భద్రతకు ముప్పుగా మారిందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి సోమవారం తీవ్రంగా ఖండించారు. నరవణే జ్ఞాపకాల గ్రంథంలో కీలక సైనిక నిర్ణయాల సమయంలో రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న ప్రస్తావనలు "అత్యంత జాతీయ ప్రాముఖ్యత" కలవని, వాటిపై లోక్‌సభలో తక్షణం పారదర్శకమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. "భారత సైన్యానికి సంబంధించిన ప్రశ్నలను గందరగోళాలు, సస్పెన్షన్లతో పక్కనపెట్టలేం. సైన్యం రాజకీయాలకు అతీతంగా ఉండాలి. వృత్తిపరమైన సైనిక నిర్ణయాల్లో ఏ రకమైన జోక్యం జరిగినా అది దేశానికి ప్రమాదకరం" అని ఆమె స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఈ అంశంపై చర్చ కోరింది పార్టీ ప్రయోజనాల కోసం కాదని, భారత రక్షణ వ్యవస్థ గౌరవాన్ని కాపాడేందుకేనని డా. రేఖ తెలిపారు.



"వ్యూహాత్మక నిర్ణయాలపై రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా?
వృత్తిపరమైన సైనిక అభిప్రాయాలను పక్కనపెట్టారా?
రాజకీయాల వల్ల దేశ భద్రత దెబ్బతిన్నదా?
ఇవి తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికీ ఉంది" అని ఆమె పేర్కొన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బాధ్యతాయుత సమాధానాల బదులు ఆగ్రహభరిత వైఖరి ప్రదర్శించారని విమర్శించిన ఆమె, అమిత్ షా అసలు అంశాన్ని దాటవేశారని, ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం "స్క్రిప్టెడ్ డ్రామాకు ప్రేక్షకుడిలా" సభా గందరగోళాన్ని తిలకించారని ఆరోపించారు. ఇలాంటి సున్నితమైన అంశంపై చర్చను అడ్డుకోవడం ఆరోపణలకన్నా ప్రమాదకరమని హెచ్చరించారు. సస్పెండ్ చేసిన ఎంపీలను వెంటనే పునరుద్ధరించాలని, నరవణే పుస్తకంపై ప్రత్యేక పార్లమెంట్ చర్చ నిర్వహించాలని, సైన్యంరాజకీయాల వేర్పాటును పునరుద్ఘాటించాలని, అలాగే ప్రధాని సభలో స్పష్టమైన ప్రకటన చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# అప్పుడు అరాచకం.. ఇప్పుడు ఆరాటం!



ఇవ్వకుండా వంచించారని ఆయన మండిపడ్డారు.
సొంతింటి కలను నెరవేరుస్తాం
ఈ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రి పొంగులేటి ప్రజలకు కీలక భరోసా ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇచ్చే మంత్రిని కూడా నేనేనని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, వాటిలో ఇందిరమ్మ ఇళ్లు కూడా కట్టించి ఇచ్చే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, ఏప్రిల్ నుంచి వరుస విడతల్లో ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చే వరకు విశ్రమించనని హామీ ఇచ్చారు.
సంక్షేమ పథకాలతో పేదల చెంతకు
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తోందని మంత్రి వివరించారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని, వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైన్ల పనులను వేసవి లోపే పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. తనను అసెంబ్లీ ఎన్నికల్లో దీవించినట్టే, ఏదులాపురం మున్సిపాలిటీ బరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కోరారు.

# బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీతో నూతన బస్సుల ఉత్పత్తి

**- వచ్చే త్రైమాసికం నుంచి ఆరంభం**
**- ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ మూడో త్రైమాసిక ఫలితాల ప్రకటన**
**- ఈ త్రైమాసికంలో 29 శాతం వార్షిక ఆదాయ వృద్ధి నమోదు**
**- రికార్డు స్థాయిలో 385 ఎలక్ట్రిక్ వాహనాల డెలివరీ**

**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 3:**
బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీతో కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ఉత్పత్తి వచ్చే త్రైమాసికం నుంచి ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ప్రారంభించనుంది. భారత ఎలక్ట్రిక్ బస్ రంగంలో తొలిసారిగా ఒలెక్ట్రా అభివృద్ధి చేసిన బ్లేడ్ బ్యాటరీ ప్యాక్‌కు లభించిన సర్టిఫికేషన్ సంస్థకు కీలక మైలురాయిగా నిలిచిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ బాబు వెల్లడించారు. ఇది సంస్థ టెక్నాలజీ ఆధారిత వృద్ధి వ్యూహాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. శుభ్రమైన, సమర్థవంతమైన , సుస్థిర మొబిలిటీ పరిష్కారాల ద్వారా దేశంలో విద్యుత్ వాహన రంగంలో వస్తున్న మార్పులకు ఒలెక్ట్రా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. అగ్రగామి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ, ఎం ఈ ఐ ఎల్ అనుబంధ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓ జి ఎల్ ), గత ఏడాది డిసెంబర్ 31 తో ముగిసిన మూడో త్రైమాసికం, తొమ్మిది నెలల సమీకృత ఆర్థిక ఫలితాలను సోమవారం ప్రకటించింది. ఈ ఫలితాలను అదే రోజున జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో ఆమోదించారు. ఈ సందర్భముగా మహేష్ బాబు మాట్లాడుతూ బ్లేడ్ బ్యాటరీ సాంకేతిక పరిజ్ఞానంతో



నూతన బస్సుల ఉత్పత్తి ప్రణాళికను వెల్లడించారు.
ప్రస్తుత ఆర్థిక సంవత్సర మూడో త్రైమాసికంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ అత్యుత్తమ పనితీరును కనపరిచింది. ఈ ఒక్క త్రైమాసికంలోనే అత్యధికంగా 385 ఎలక్ట్రిక్ వాహనాలను డెలివరీ చేసి సంస్థ కొత్త రికార్డును నెలకొల్పింది. ఈ డెలివరీలు సంస్థ కార్యనిర్వహణ సమర్థతకు నిదర్శనంగా నిలిచాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే డెలివరీలు 37 శాతం పెరిగాయి. మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ 663.60 కోట్లకు చేరుకొని, వార్షికంగా 29 శాతం వృద్ధిని నమోదు చేసింది. అదే సమయంలో వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయం రూ 97.10 కోట్లుగా నమోదై, గత ఏడాదితో పోలిస్తే 19 శాతం వృద్ధిని సాధించింది. మెరుగైన ఆపరేషనల్ సామర్థ్యం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. ఈ త్రైమాసికంలో పన్నుల ముందు లాభం రూ 64.07 కోట్లుగా ఉండగా, నికర లాభం రూ 46.68 కోట్లుగా నమోదైంది. ఒక్కో షేర్‌కు లాభం రూ 5.65 ఒలెక్ట్రా ప్రకటించింది. ఈ త్రైమాసికంలో డెలివరీ చేసిన 385 ఎలక్ట్రిక్ వాహనాల్లో 24 ఎలక్ట్రిక్ టిప్పర్లు కూడా ఉండటం విశేషం. ఇది ఎలక్ట్రిక్ బస్సులతో పాటు ఎలక్ట్రిక్ టిప్పర్ల విభాగంలోనూ ఒలెక్ట్రా తన ఉనికిని వేగంగా విస్తరిస్తున్నదని సూచిస్తోంది. ఇప్పటివరకు మొత్తం 3,639 ఎలక్ట్రిక్ వాహనాలను డెలివరీ చేసిన సంస్థ, ప్రస్తుతం 9,439 ఎలక్ట్రిక్ వాహనాల బలమైన ఆర్డర్ బుక్‌తో రాబోయే త్రైమాసికాలకు గట్టి ఆదాయ అవకాశాలను కలిగి ఉంది. గడచిన తొమ్మిది నెలల కాలానికి సంబంధించి ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ స్థిరమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ సమయంలో ఆదాయం రూ 1,667.45 కోట్లు నమోదు చేసింది. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 23 శాతం పెరిగింది. వడ్డీ, పన్నులు, తరుగుదల , రుణ విమోచనకు ముందు ఆదాయంరూ 246.08 కోట్లకు చేరుకొని 13 శాతం వృద్ధిని సాధించింది. పన్నుల ముందు లాభం రూ 166.33 కోట్లుగా ఉండగా, నికర లాభంరూ 122.14 కోట్లుగా నమోదై గత ఏడాదితో పోలిస్తే స్థిరమైన వృద్ధిని చూపించింది. ఈ సందర్భంగా ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ బాబు మాట్లాడుతూ, సంస్థ చరిత్రలోనే అత్యధికంగా ఒక్క త్రైమాసికంలో 385 ఎలక్ట్రిక్ వాహనాలను డెలివరీ చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. కార్యనిర్వహణ సామర్థ్యం మరియు క్రమబద్ధమైన అమలుపై నిరంతర దృష్టి పెట్టడం వల్లే ఆదాయం, లాభాల్లో ఈ స్థాయి వృద్ధిని సాధించగలిగామని ఆయన పేర్కొన్నారు.

# భువనేశ్వర్‌లో ఐదు రోజుల పర్యటనను ప్రారంభించిన పీఐబీ హైదరాబాద్ మీడియా ప్రతినిధుల బృందం













**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 3:**
హైదరాబాద్‌లోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ఆరుగురు సభ్యుల మీడియా ప్రతినిధుల బృందం సోమవారం ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఐదు రోజుల పర్యటనను ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కీలక అభివృద్ధి పథకాలపై మీడియా బృందానికి అవగాహన కల్పించడంతో పాటు ఒడిశా సాంస్కృతిక, వారసత్వ ప్రాముఖ్యతను వెలుగులోకి తీసుకురావడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. ఈ బృందానికి పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీ అఖిల్ కుమార్ మిశ్రా, ఇతర అధికారులు ఘనస్వాగతం పలికారు. మొదటి రోజున భువనేశ్వర్‌లోని పీఐబీ కార్యాలయాన్ని ప్రతినిధుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఏడీజీ శ్రీ అఖిల్ కుమార్ మిశ్రా ఒడిశాలోని మీడియా రంగం.. పీఐబీ, సీబీసీ చేపడుతున్న వివిధ ప్రచార, అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. రెండో రోజున మీడియా బృందం సీఎస్ఐఆర్‌కు చెందిన మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌ను (సీఎస్ఐఆర్ఐఎంఎంటీ) సందర్శించింది. సంస్థ చేపడుతున్న పరిశోధనలు, ప్రయోగశాల సౌకర్యాలు, ఖనిజ- పదార్థ సాంకేతిక రంగాలలో అందిస్తున్న సహకారం గురించి అక్కడి శాస్త్రవేత్తలు మీడియా ప్రతినిధులకు వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త కాళీ సంజయ్ మాట్లాడుతూ.. కీలకమైన ఖనిజాల రంగంలో భారత్‌ను స్వయంసమృద్ధిగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం విధానపరమైన, వ్యూహాత్మక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కృషిలో సీఎస్ఐఆర్-ఐఎంఎంటీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఒడిశా కళలు, సంస్కృతి, హస్తకళల గురించి తెలుసుకోవడానికి మీడియా బృందం 'కళా భూమి' మ్యూజియాన్ని సందర్శించింది. ఫిబ్రవరి 6వ తేదీ వరకు కొనసాగనున్న ఈ పర్యటనలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను ఈ మీడియా ప్రతినిధుల బృందం సందర్శించనుంది.

# పార్టీ లేదు.. సిద్ధాంతం లేదు

**- బీఫాం రాకపోతే బంధాలు మాకొద్దు**
**- బూతులతో రెచ్చిపోతున్న ఆశావాహులు**
**- మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలకు ఎదురుదెబ్బ**
**- అసంతృప్తుల ఆగ్రహంతో చెల్లా చెదురు..**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:**
మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ఆఖరి రోజు తెలంగాణ రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా వేడెక్కించింది. ఆశావాహుల టికెట్ ఆశలు ఆవిరయ్యేసరికి ఆగ్రహం హద్దులు దాటింది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అన్ని పార్టీలలో బీఫాం రాని నేతలు బూతులు, బెదిరింపులు, తిరుగుబాటు స్వరాలతో పార్టీ కార్యాలయాలను అల్లకల్లోలం చేశాయి. నిన్నటివరకు కలిసి నడిచిన నేతలే ఇవాళ పరస్పర శత్రువులుగా మారి బీఫాం వచ్చిన అభ్యర్థులపై తగాదాలకు దిగారు. అసంతృప్తుల ఆగ్రహంతో మున్సిపల్ రాజకీయాలు చెల్లాచెదురైడ అన్ని పార్టీలకూ ఇది అనూహ్య ఎదురుదెబ్బగా మారింది. పార్టీ కార్యాలయాలే వేదికగా నినాదాలు, బూతులు, కన్నీళ్లు, బెదిరింపులురాజకీయాలన్నీ ఒక్కరోజులోనే ఎమోషనల్ డ్రామాగా మారిపోయాయి.
బీఫాం రాకపోతే బంధాలు మాకొద్దు
ఎన్నికల సమయంలో పార్టీసిద్ధాంతాలు, క్రమశిక్షణ మాటలకే పరిమితం అవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "పార్టీ కోసం సంవత్సరాల పాటు పని చేశాంఠ చివరికి బయటనుంచి వచ్చినవారికే టికెట్!" అన్న ఆవేదన చాలా చోట్ల వినిపించింది.
ఆర్థిక బలం, ఖర్చు పెట్టే స్థోమతే ప్రమాణమైందన్న ఆరోపణలుపాత కార్యకర్తల సహనాన్ని దాటేశాయి. ఫలితంగా, పార్టీ పెద్దలపై ప్రత్యక్ష దాడుల స్థాయిలో మాటల యుద్ధం చోటు చేసుకుంది.
మూడు పార్టీల్లోనూ అదే సీన్
కాంగ్రెస్: స్థానికంగా పనిచేసిన నేతలను పక్కనబెట్టి కొత్తగా చేరినవారికి బీఫాం ఇచ్చారన్న ఆరోపణలు. బీఫాం వచ్చిన అభ్యర్థులతో అసంతృప్తుల మధ్య బహిరంగ తగాదాలు.
బీజేపీ: 'ఒరిజినల్' కార్యకర్తలనే పక్కనపెట్టి టిక్కెట్లు అమ్ముకున్నారంటూ ఆరోపణలు. పార్టీ మారుతామని బెదిరింపులు, బీఫాం వచ్చిన అభ్యర్థిని ఓడించేందుకు కుయుక్తుల మాటలు.
బీఆర్ఎస్: సిట్టింగ్ కౌన్సిలర్లు, ఆశావహులు టికెట్ దక్కక కన్నీళ్లు. కొన్నిచోట్ల ఆత్మహత్యాయత్నాల వరకూ పరిస్థితి వెళ్లడం కలకలం రేపింది.




మహిళా నేతల ఆవేదన
పలుచోట్ల మహిళా నేతలు బీఫాం వివాదాల్లో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. "నాకు రావాల్సిన టికెట్ అమ్ముకున్నారు" అంటూ బహిరంగంగా ఆరోపణలు, చింపేసిన బీఫాంలు, మీడియా ముందు కన్నీటి వర్షంఇవన్నీ పార్టీ ఇమేజ్‌కు గాయాలుగా మారాయి.
బీఫాం వచ్చినవారికి కొత్త టెన్షన్
టికెట్ దక్కించుకున్న అభ్యర్థులకూ ఊరట లేదు. అసంతృప్త నేతలు సహకరిస్తారా? వ్యతిరేకంగా పని చేస్తారా? అన్న ఆందోళన వెంటాడుతోంది. బుజ్జగింపులు, రాజీ చర్చలు, 'మనవాళ్లను మనమే ఓడించుకోకూడదు' అన్న విజ్ఞప్తులుఅన్ని చోట్లా మొదలయ్యాయి.
ఎమోషన్ జం ఎలక్షన్
ఈ ఎన్నికలు ఎవరికీ కలిసి వస్తాయి? ఎవరికీ బెడిసి కొడతాయి? అన్నది పోలింగ్ తర్వాతే తేలనుంది. కానీ ఒక్క విషయం మాత్రం స్పష్టం బీఫాం రాజకీయాలు పార్టీల్లో లోతైన అసంతృప్తిని బయటపెట్టాయి. సిద్ధాంతాల కంటే సీట్లు, క్రమశిక్షణ కంటే గెలుపే ముఖ్యం అన్న భావన బలపడిందన్న విమర్శలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా బీఫాం రాని బాధితుల ఆగ్రహంమున్సిపల్ రాజకీయాలను ఊపేస్తోంది.

# లిఫ్ట్ ఇచ్చాడు.. కత్తి గుచ్చాడు! నల్గొండలో రక్తపాతం

**- నల్గొండలో దారుణ ఘటన ప్రాణాలతో బయటపడ్డ కారు యజమాని ఇమ్రాన్**



**నల్లగొండ వెలుతురు ఫిబ్రవరి 03:** నల్గొండ జిల్లాలో మానవత్వాన్ని దుర్వినియోగం చేసిన దారుణ ఘటన చోటుచేసుకుంది. నల్గొండ జిల్లా కేంద్రం నుంచి వ్యక్తిగత పనుల నిమిత్తం తన కారులో హైదరాబాద్ బయలుదేరిన ఇమ్రాన్ అనే వ్యక్తి, మార్గమధ్యలో నార్కెట్‌పల్లి వద్ద లిఫ్ట్ అడిగిన ఓ గుర్తుతెలియని వ్యక్తిని మానవతా దృక్పథంతో కారులో ఎక్కించుకున్నాడు. అయితే చిట్యాల సమీపానికి చేరుకోగానే, ఆ వ్యక్తి అకస్మాత్తుగా ఇమ్రాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఇమ్రాన్ మెడతో పాటు శరీరంపై విచక్షణ లేకుండా కత్తిపోట్లకు పాల్పడి, అతని సెల్‌ఫోన్ మరియు నగదు లాక్కునేందుకు దుండగుడు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. తీవ్ర గాయాల మధ్య కూడా ఇమ్రాన్ ధైర్యంగా ప్రతిఘటించడంతో, భయాందోళనకు గురైన నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఇమ్రాన్‌ను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అతడిని తక్షణమే సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. హైవేలపై లిఫ్ట్ ఇచ్చే విషయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# నల్గొండలో ఏసీబీ ఉచ్చు: రూ. 20,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



**గుర్రంపోడు వెలుతురు ఫిబ్రవరి 03:** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో ఫిబ్రవరి 2న తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ACB) అధికారులు జరిపిన దాడిలో ఒక మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (RI) రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఘటన వివరాలు: అరెస్టయిన అధికారి: గుర్రంపోడు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్. లంచం మొత్తం: రూ. 20,000. కారణం: ఆన్‌లైన్ రికార్డులలో భూమి వివరాల పునరుద్ధరణ (restoration) దరఖాస్తును ప్రాసెస్ చేసి, పై అధికారులకు పంపేందుకు ఈ లంచం డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో (MRO Office) లంచం తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి, నిందితుడి నుంచి ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత



**గుండాల, ఫిబ్రవరి 03 (వెలుతురు):** పెద్దపడిశాల 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఫిబ్రవరి 04, బుధవారం రోజున విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు గుండాల ఏఈ అంబాల నరసింహ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను 8 ఎంవీఏ ట్రాన్స్ఫార్మర్‌గా మార్చే పనులు చేపట్టనున్నందున ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు థర్డ్ ఫేజ్ విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిలిపివేత వస్త్రకొండూరు, బండాకొత్తపల్లి, పెద్దపడిశాల, తుర్కలషాపూర్, వంగాల గ్రామాల్లో అమలులో ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి తృటిలో తప్పిన ప్రమాదం



**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 3(వెలుతురు):** రోజువారిగారే గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ నిలుపుదల చేయగా నల్గొండ నుండి బయలుదేరిన లారీ ఒక్క సారిగా ఢీకొనడంతో ట్రాక్టర్ ట్రాలీ ధ్వంసం అయినది. ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణ నష్టం కాకపోవడంతో ఒక్కసారిగా అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# టెన్త్ విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణి



**రామన్నపేట వెలుతురు ఫిబ్రవరి 03:** గ్రామం ఇంద్రపాలనగరం సాక్షి యాజమాన్యం వై,ఎస్,జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోతెలంగాణా లో ఎస్ ఎస్ సీ విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న.స్టడీ మెటీరియల్ ని స్థానిక ప్రభుత్వ పాఠశాల లో సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందచేసిన సాక్షి దినపత్రిక విలేకరి కనతాల శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన జడ్పీహెచ్‌ఎస్ తిరుమలగిరి విద్యార్థి నేనావత్ తరుణ్

**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్. ఫిబ్రవరి 3:**



ఆదివారం సూర్యాపేటలోని జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల సబ్ జూనియర్ వాలీబాల్ సెలక్షన్స్ లో జడ్పీహెచ్‌ఎస్ తిరుమలగిరి సాగర్ పాఠశాలకు చెందిన నేనావత్ తరుణ్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ సెలక్షన్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోనమంచిలి శ్రీనివాస్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల బృందం మరియు గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు విద్యార్థిని అభినందించారు. సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈనెల 5,6,7,8 తేదీలలో నిజామాబాద్ జిల్లా ఖమార్ పల్లి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని పాఠశాల పీడీ మైలారిశెట్టి సత్యనారాయణ తెలిపారు.

# సంపూర్ణ మద్యపానం నిషేధం

**- గ్రామసభలో సంచలన నిర్ణయం అక్రమ మద్యం విక్రయాలకు రూ.25 వేల జరిమానా**

**- సమాచారం అందించిన వారికి రూ.5 వేల బహుమతి ఫిబ్రవరి 10 నుంచి అమలు**



**గుండాల, ఫిబ్రవరి 03 (వెలుతురు):** గుండాల మండలంలోని గంగాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మద్యపానంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామంలో మద్యపానం కారణంగా ఏర్పడుతున్న సామాజిక సమస్యలపై గ్రామస్థులు విస్తృతంగా చర్చించి, గ్రామాభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పలు కఠిన చర్యలు అమలు చేయాలని తీర్మానించారు. గ్రామంలో ఫిబ్రవరి 10, 2026 నుండి అక్రమంగా మద్యం విక్రయాలు పూర్తిగా నిషేధించాలని గ్రామసభ ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించి ఎవరైనా మద్యం విక్రయాలు నిర్వహిస్తే వారిపై రూ. 25,000 జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేశారు. అలాగే గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం అందించిన వారికి రూ. 5,000 బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. గ్రామసభ నిర్ణయాలను అతిక్రమించిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని గ్రామ పెద్దలు హెచ్చరించారు. గ్రామ శాంతి భద్రతలను కాపాడుతూ, భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మద్యపానం లేని ఆదర్శ గ్రామంగా గంగాపురాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామస్థుడు సహకరించాలని గ్రామసభలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాలి మంజుల ఆంజనేయులు, ఉప సర్పంచ్ చంద్రగిరి వెంకన్న, మాజీ సర్పంచ్ దారా సైదులు, వార్డు సభ్యులు ఎండి గౌస్య, భూష శేఖర్, అల్వాల అంజయ్య, అల్వాల కృష్ణ, గొల్లపల్లి స్వామి, అల్వాల రమ, కాలి సుమలతతో పాటు గ్రామస్తులు చంద్రగిరి రమేష్, కాలి అనిల్, కాలి శ్రీను, కొత్తూరు వెంకటేష్, సూరారం విక్రమ్, దెయ్యాల రాములు, అల్వాల్ నరసింహులు, అల్వాల్ ఎల్లయ్య, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బీఫాం లు అందజేత...





**నార్కట్ పల్లి వెలుతురు ఫిబ్రవరి 03:** చిట్యాల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పార్టీ బీఫాంలను అందజేసిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి చిరుమర్తి లింగయ్య ఒకవట వార్డు అభ్యర్థిగా రుద్రవరం యాదయ్య, రెండవ వార్డు అభ్యర్థిగా షేక్ షబానా అజీమ్, మూడో వార్డు అభ్యర్థిగా శేపూరి జయమ్మ రవీందర్, నాలుగో వార్డు అభ్యర్థిగా నలావత్ కృష్ణ నాయక్, ఐదో వార్డు అభ్యర్థిగా చిర్రబోయిన ఏదయ్యాల సమత శ్రీకాంత్, ఆరో వార్డు అభ్యర్థిగా జడల సంతోషి ఆదిమల్లయ్య, ఏడో వార్డు అభ్యర్థిగా కూరెళ్ల జ్యోతి లింగస్వామి, ఎనిమిదో వార్డు అభ్యర్థిగా కందాటి రమేష్ రెడ్డి, తొమ్మిదో వార్డు అభ్యర్థిగా ఆగు అశోక్ యాదవ్, పదో వార్డు అభ్యర్థిగా నిమ్మనగోటి శ్రీనివాసులు, పదకొండో వార్డు అభ్యర్థిగా మారగోని తేజస్విని మరియు పన్నెండో వార్డు అభ్యర్థిగా మెండే సుజాత సైదులు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ వారికి బీఫాంలను ఆయన అందజేశారు...


# జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థుల ఖరారు

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ తమ అభ్యర్థుల జాబితాను అధికారికంగా విడుదల చేసింది. వార్డు నం.1 అనిరుధ్ రెడ్డి, 2 విజయ లక్ష్మి, 3 బి. రాజ్ కుమార్ రెడ్డి, 4 బి. మంజుల, 5 పి. స్వప్న, 6 మంగలి మాధురి, 7 సతీష్ రాథోడ్, 8 ఈ. సంగీత, 10 మఠం నందీశ్వర్, 12 ఆకాశ్, 13 సురేష్ పూరి, 15 డి. కిరణ్ కుమార్, 16 బి. భవాని, 18 గౌడ్కే జయశ్రీ, 22 ఎం. మారయ్య, 23 ఎం. భవానీ గౌడ్, 24 పి. పద్మ, 25 ఎ. మహేష్, 26 ఈ. చంద్రశేఖర్, 27 దేశపాండే సురేఖ, 28 బొగ్గుల సంతోష్, 29 ఉమారాణి, 30 లావణ్య నాయక్, 31 సోమ అనిల్, 32 బండి అలివేలు మంగ, 36 అప్పం శ్రవణ్, 37 ఆర్. సునీల్. మొత్తం 27 వార్డులకు అభ్యర్థులను ఖరారు చేయడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.

# సత్యం, ధర్మ మార్గంలో నడిస్తే ఆనందమే సహచరి

**- పీఠాధిపతి డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి**

**- భక్తిశ్రద్ధలతో మృత్యుంజయ యజ్ఞం**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:** మనిషి జీవితంలో మనసు శాంతిగా ఉంటేనే నిజమైన ఆనందం లభిస్తుంది. భగవంతుని నామస్మరణతో, సేవాభావంతో జీవిస్తే జీవితం సార్థకమవుతుందని, ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ డాక్టర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. మంగళవారం మాఘమాస బహుళ విదియ సందర్భంగా లోక కళ్యాణార్థం లక్ష జప మృత్యుంజయ యజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ యజ్ఞంలో గణపతి పూజ, పుణ్యావచనం, యాగశాల ప్రవేశం, హోమాలు, అవాహనలు నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య మధ్యాహ్నం 1:21 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు. ప్రతి ఒక్కరు రోజు చిరునవ్వుతో మొదలుపెట్టి, సత్యం, ధర్మ మార్గంలో నడిస్తే ఆనందమే మన సహచరుడవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, పూజ్యశ్రీ నందిని శ్రీగిరి మాతాజీ, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, ఎల్లన్న, నాగన్న పాటిల్‌తో పాటు జహీరాబాద్, నారాయణఖేడ్, బీదర్, సంగారెడ్డి, ఝరాసంగం తదితర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# మృతిరాలు కుటుంబానికి ఆర్థికసహాయం అందచేసిన యువనాయకులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 03:** గ్రామం ఇంద్రపాల్ నగరం అకాల మరణం చెందిన శివగల్ల నర్సమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్5000/- రూపాయల ఆర్థికసహాయం అందచేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ మెంబెర్ లు పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,మాజీ సర్పంచ్ కాటపల్లి యాదయ్య, మందడి సాగర్ రెడ్డి,రాస వెంకటేశం, సింగణబోయిన జంగయ్య, సింగణబోయిన సత్యనారాయణ, గోల్లేపల్లి యాదయ్య, చిన్నపాక సురేష్,కొంగరి నర్సింహా, రాధారపు మల్లేష్, గర్ధాస్ కరుణాకర్,ఈర్లపల్లి మల్లయ్య, ఈర్లపల్లి రమేష్, మంటి లింగస్వామి, బోనగిరి మధు,వెలిమినేటి నరేష్, శివగల్ల జ్ఞానేశ్వర్, గర్ధాస్ మధు, గర్ధాస్ శ్రీకాంత్,రాజన్నగారి మురళి, సింగణబోయిన మల్లేష్, గండు స్వామి,పుట్టల సాయికుమార్,మంటి స్వామి, మంటి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులకు బి-ఫామ్‌ల అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు



**పటాన్‌చెరు వెలుతురు ఫిబ్రవరి 03:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బి-ఫామ్‌లను పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు మెదక్ పార్లమెంట్ ఇంఛార్జి నీలం మధు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

# జహీరాబాద్‌లో భవనం నుంచి పడి కూలీకి తీవ్ర గాయాలు



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని కాంతారెడ్డి కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనంపై పని చేస్తున్న అట్కారి శ్రీనివాస్ (50) అనే కూలీ ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. ఈ ఘటనలో ఇనుప చువ్వ కడుపులోకి గుచ్చుకోవడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని చాకచక్యంగా సహాయక చర్యలు చేపట్టారు. అల్గోల్‌కు చెందిన శ్రీనివాస్ కడుపులో గుచ్చుకున్న ఇనుప చువ్వను జాగ్రత్తగా కత్తిరించి, అంబులెన్స్‌లోనే ప్రథమ చికిత్స అందించారు. అనంతరం ఆయన్ను ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయానికి స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడిన ఈఎంటీ సంగమేశ్వర్, పైలట్ శ్రీనివాస్‌లను స్థానికులు అభినందించారు.

# దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని హామీ ఇచ్చి మాట తప్పితే బిజెపికి తగిన బుద్ధి చెప్తాం

**- కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ను తక్షణమే సవరించి ఓబీసీ కాలమ్ చేర్చాలి**

**- దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన పై ప్రస్తుత బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల లో ప్రత్యేక చర్చ పెట్టాలి.**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్**

**- బీసీ కులగణన చేయకపోతే 27 మంది ఓబీసీ కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి**



**నకిరేకల్ వెలుతురు ఫిబ్రవరి 03:** ఏప్రిల్ ఒకటో తేదీ నుండి దేశవ్యాప్తంగా జరగనున్న జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని,బీసీ కులగణపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గితే బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. ఈ రోజు నకిరేకల్ లోని ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశం లో లింగం గౌడ్ మాట్లాడుతూ 1931 సంవత్సరంలో జరిగిన కులగణన తర్వాత బీసీల మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా గత సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీన ఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో జనగణతో పాటు కులగణను కూడా చేపడతామని నిర్ణయం తీసుకున్నారని ఆ నిర్ణయాన్ని తూచా తప్పకుండా అమలు చేయాల్సిన కేంద్రం దీన్ని పూర్తిగా విస్మరిస్తుందని ఆయన ఆరోపించారు. జనవరి 22, 2006 రోజున కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 33 ప్రశ్నలతో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఈ నోటిఫికేషన్ లో 12వ ప్రశ్న లో మీరు ఎస్సీనా, ఎస్టినా లేదా మీరు ఇతరుల అని అడిగారు ఇతరులు అన్నచోట ఓబీసీ నా అని ప్రశ్నావళిలో అని అడిగితే కేంద్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏముందని ఆయన ప్రశ్నించారు ఓబీసీ కాలాన్ని ప్రత్యేకంగా చేర్చక పోవడం మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 70 కోట్ల మంది బీసీలు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాల తర్వాత కూడా ఓబీసీ కులాల లెక్కలు తీయాలంటే కేంద్రానికి మనసు రాకపోవడం చాలా దారుణం అన్నారు ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 16 సార్లు జాతి జనగణన చేపట్టాలని 17వ సారి చేపట్టే జాతి జనగణనలో కులగణనను కూడా చేరుస్తామని బీసీలకు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం చేసి చేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదన్నారు ఒక బీసీ ప్రధానిగా ఉన్న బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరూరి వెంకటేశ్వర్లు మరియు యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ తిరుగుడు రవి యాదవ్ మరియు నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగరికల్ నియోజకవర్గ అధ్యక్షులు మేడిపల్లి సైదులు మరియు బీసీ విద్యార్థి సంఘం నకరికల్లు నియోజవర్గ అధ్యక్షులు సులువ నితిన్ మరియు రవీందర్ కంపాటి వెంకట్ గౌడ్ అనిల్ యాదవ్ సతీష్ మునుకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు

## పాల్వంచ మండలంలో సి ఎం కప్ క్రీడ పోటీలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 3**




కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం లో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా క్రీడాకారుల కి చెస్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ పోటీలో వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థులు అందరు పాల్గొన్నారు ఈ చెస్ పోటీలో ఆర్ ఆర్ హై స్కూల్ విద్యార్థులు విన్నర్ మరియు రన్నర్ గా గెలుపొందారు U/15 ఇయర్స్ గర్ల్స్ భాగంలో ప్రథమ స్థానం వీ. వైష్ణవి ద్వితీయ స్థానం G. భావన U/15 ఇయర్స్ బాయ్స్ భాగంలో ప్రథమ స్థానం G. విశాల్ రెడ్డి ద్వితీయ స్థానం G. రూత్విక్ సీఎం కప్ క్రీడా పోటీలలో విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహద పడుతాయి అని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయలు గోవర్ధన్ రెడ్డి సార్ టి. నరేందర్ రెడ్డి సార్. అన్నారు ఇందులో చెస్ పోటీలో గెలుపొందిన విద్యార్థుల కి బహుమతులు అందచేశారు పాఠశాల పిఈటి లు హతిక్ హుళ్ల సార్. సునీల్ రెడ్డి. గోపు రాజు సార్ పాల్గొన్నారు

## సి ఎం కప్ - 2025 కార్యక్రమంలో బాగంగా జిల్లా స్థాయి సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 3**



సి.యం. కప్ 2025 కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అనుమతితో మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సీఎం కప్ 2025 క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన తేదీలు, స్థాయిలు, క్రీడల ప్రదేశాలు తదితర అంశాలపై చర్చించారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలు : 03-02-2026 నుండి 07-02-2026 వరకు జిల్లా స్థాయి (విజేతల పోటీలు) : 09-02-2026 నుండి 14-02-2026 వరకు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం కప్ 2025 ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు, క్రీడా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్వహించు క్రీడాంశాలు : అథ్లెటిక్స్, వాలీబాల్, సాఫ్ట్‌బాల్, విలువిద్య, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖో-ఖో, చెస్, కరాటే, కుస్తీ, బేస్‌బాల్, యోగా, నెట్‌బాల్, హాకీ, ఫుట్‌బాల్. ఈ సమావేశంలో జిల్లా యువజన , క్రీడల శాఖ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా అడిషనల్ ఎస్.కె. స్టాఫ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధి హీరాలాల్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జైపాల్ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచాలలో ఉచిత వంటగ్యాస్ కలెక్షన్ పత్రాలను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస, ఉపసర్పంచ్ పందుల లింగంగౌడ్

**మంచాల వెలుతురు ఫిబ్రవరి 3:**




మంచాల మండలం ప్రధానమంత్రి ఉజ్వలయోజన పథకం ద్వారామంజూరైన వంటగ్యాస్ కలెక్షన్ పత్రాలనుమొదటి విడతలో మంచాల గ్రామానికి చెందినఅశ్వాల మాధవి చీర అశ్విని నారెడ్డి జ్యోతి మంత్రి ప్రశాంతిలకు వంటగ్యాస్ స్టవ్ లు లబ్ధిదారులకు అందజేసిన గ్రామసర్పంచ్ ఏర్పు ల మానస వినయ్ ఉపసర్పంచ్ లింగంగౌడ్ రెండో విడతలో వంటగ్యాస్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామవార్డు సభ్యులు.గ్యార జంగయ్యపూడుతల సాలయ్య మాల్గశ్రీశైలం మా ధవి గ్రామస్తులు అమర్నాథ్ రెడ్డి వెంకట్ రెడ్డి రాజేందర్ రెడ్డి హరీష్ విద్యా కమిటీసభ్యులు అశ్వాల బాలరాజ్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులుపాల్గొన్నారు

# బీజేపీలో ప్రతిజ్ఞా పర్వం

**- గెలిచిన తరువాత పార్టీ వీడను**

**- బీజేపీలోనే ఉంటా....కరీంనగర్ ప్రజలకు అంకిత భావంతో సేవ చేస్తా**

**- బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులతో ప్రతిజ చేయిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 03:**



అయారాం గయారాం సంస్కృతితో రాజకీయాలు కంపుకొడుతున్న ఈ తరుణంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులతో గత రెండ్రోజులుగా వినూత్న రీతిలో ప్రతిజ చేయిస్తున్నారు. గెలిచిన తరువాత పార్టీని వీడబోనని, పార్టీకి అంకిత భావంతో పనిచేస్తానని, కరీంనగర్ అభివృద్ధితోపాటు దేశం కోసం, సమాజం కోసం పనిచేస్తానని ప్రతిజ చేయిస్తున్నారు. తొలిరోజు తొలిరోజు కిసాన్ నగర్, కాపువాడ మారుతీనగర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో 5 డివిజన్ల బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ చేయించిన బండి సంజయ్... ఈరోజు కోతిరాంపూర్ చౌరస్తా, పాత లేబర్ అడ్డా వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో... 9, 39. 40, 62, 63, 64 డివిజన్లలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ చేయించడం గమనార్హం.

***ఏమని ప్రతిజ చేయించారంటే...***

అనే నేను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తానని, దేశం కోసం, సమాజం కోసం, ధర్మం కోసం పనిచేస్తానని, గెలిచిన తరువాత భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతానే తప్ప ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రసక్తే లేదని, నిరంతరం పార్టీ కోసం నిబద్ధతతో నిజాయితీతో అంకిత భావంతో పనిచేస్తానని దైవ సాక్షిగా, నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం చేస్తున్నా.

## ట్రాక్టర్ బోల్తా: నలుగురు కూలీల మృతి

**జగిత్యాల,ఫిబ్రవరి3( వెలుతురు):**

జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో నలుగురు వ్యవసాయ కూలీలు మృతి చెందారు. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో మంగళవారం రాత్రి జరిగింది. వ్యవసాయ కూలీలు పసుపుకోతకు వెళ్లి తిరిగి వస్తుండగా.. మల్లాపూర్ మండలం ముగిలిపేట వద్దకు రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి నీటి గుంతలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి చెందగా, పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# చిన్నారులపై అకృత్యాలకు కఠిన శిక్షలు తప్పవు

**- ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ పి. లావణ్య నాయక్ జాదవ్**

**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 3:**







చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపట్ల హైదరాబాద్ సిటీ పోలీసులు జీరో టాలరెన్స్ విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారని ఉమెన్ సేఫ్టీ వింగ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి పి. లావణ్య నాయక్ జాదవ్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘోర నేరాలకు పాల్పడిన వారు ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టం నుంచి తప్పించుకోలేరని ఆమె హెచ్చరించారు. మైనర్ బాలికలపై జరిగిన ఐదు వేర్వేరు లైంగిక నేరాల కేసుల్లో నిందితులకు కోర్టులు కఠిన శిక్షలు విధించాయని డీసీపీ వెల్లడించారు.

సంచలనం సృష్టించిన కేసుల్లో తీర్పులులి

బేగంపేట, బంజారాహిల్స్, భవానీ నగర్, ఎస్.ఆర్. నగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నమోదైన ఐదు పోక్సో (గాజూూా) కేసుల్లో సెషన్స్ కోర్టులు, ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ కోర్టులు ఈ విధంగా తీర్పులు వెలువరించాయి.

జీవితకాల ఖైదు:

12 ఏళ్ల కన్నబిడ్డపై లైంగిక దాడికి పాల్పడిన తండ్రికి మరణించే వరకు కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పునిచ్చింది.

25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష:

9 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన పొరుగువ్యక్తికి 25 సంవత్సరాల జైలు శిక్ష ఖరారైంది.

20 ఏళ్ల జైలు శిక్ష:

8 ఏళ్ల బాలికను ప్రలోభపెట్టి అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు.

ఐదేళ్ల శిక్ష (రెండు కేసులు):

4, 8 ఏళ్ల చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఇద్దరు నిందితులకు చెరో ఐదేళ్ల జైలు శిక్ష పడింది.

బాధితులకు పరిహారం:

జైలు శిక్షలతో పాటు బాధితులకు రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.

భరోసా కేంద్రం కీలక పాత్ర

ఈ కేసుల విచారణలో 'భరోసా కేంద్రం' అందించిన సేవలు ప్రశంసనీయమని డీసీపీ తెలిపారు. బాధితులు, వారి కుటుంబాలకు మానసిక ధైర్యం కల్పించడంతో పాటు న్యాయసలహాలు, వైద్య సహాయం, కోర్టు ప్రక్రియలో నిరంతర మద్దతు అందించిందని పేర్కొన్నారు. నిందితుల నుంచి వచ్చిన ఒత్తిళ్లను తట్టుకుని కేసులను తుది తీర్పు వరకు తీసుకెళ్లడంలో భరోసా సిబ్బంది పాత్ర ఎనలేనిదని ఆమె ప్రశంసించారు.

సమిష్టి కృషితోనే న్యాయం

దర్యాప్తు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు లైజన్ అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది సమన్వయంతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని డీసీపీ తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతే లక్ష్యంగా హైదరాబాద్ సిటీ పోలీస్ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని ఆమె చెప్పారు. నిందితులకు శిక్షలు పడేలా చేసిన అధికారులను పోలీస్ కమిషనర్ ఈ సందర్భంగా అభినందించారు.

# జనరల్ స్థానాల్లో నామినేషన్ వేసిన బీసీలకు బీ ఫాంలు ఇవ్వాలి

***బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్***

**మిర్యాలగూడ వెలుతురు ఫిబ్రవరి 03:**



ఎవరి జనాభా ఎంత ఉందో వారికి అంతా వాటా దక్కాలనే కాంగ్రెస్ నినాదాన్ని తూచా తప్పక పాటిస్తూ మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో నామినేషన్ వేసిన బీసీ లందరికీ బీఫాంలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ చట్టపరంగా రిజర్వేషన్లు బీసీలకు కల్పించకపోతే పార్టీ పరంగా కచ్చితంగా కల్పిస్తామని పదేపదే కాంగ్రెస్ వారు గతంలో చెప్పారు కనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని,పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే 56 శాతం బీఫాంలు బీసీ లకు ఇవ్వాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల కంటే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ శాతం సీట్లు కేటాయించామని,పార్టీ పరంగా బీసీలకు రాజకీయ అవకాశాలు పెంచడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తామని అన్నారు. బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



# పైసలు మావి, ప్రగతి మాది

## అవినీతి, అరాచకాలు, అమ్యమ్యాలు, అడ్డగోలు కబ్జాల చరిత్ర కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలవి

- కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.1500 కోట్లు తెచ్చిన
- బుక్ లెట్ కొట్టించి ఇంటింటికీ పంపుతున్నా...
- ఆ వివరాలు తప్పయితే నామీద కేసు పెట్టుకోండి
- గంగులా... మీ ఇంటికీ పంపుతున్నా... చదువుకో
- డంప్ యార్డ్ మొదటి దోషి బీఆర్ఎస్సే
- కేంద్రం నుండి రూ.50 కోట్ల నిధులు తెచ్చినా జాగా చూపించలేదు
- ఆనాడు సీఎంకు లేఖ రాసినా పట్టించుకోలే
- చెత్త బయోమైనింగ్ కోసం రూ.18 కోట్లు తెచ్చిన
- కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జాగా ఇవ్వడం లేదు
- దాచుకోవడం, దోచుకోవడమే ఆ రెండు పార్టీల పని
- నేను పైసలు తెచ్చి ప్రగతి కోసం పోటీ పడుతున్నా...
- బీఆర్ఎస్ నేతలు భూకబ్జా కేసులతో పోటీ పడుతున్నరు
- దాదాపు 2600 మంది బీఆర్ఎస్ నేతలపై భూ కబ్జా కేసులున్నయ్
- కాంగ్రెస్ అంటే 'ఖాన్' గ్రేస్...
- ఆ పార్టీకి గ్రేస్ లేదు... ఎన్నికల రేసులోనే లేదు
- మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వెంటనే డంప్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తా
- మీ ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటా
- కరీంనగర్ లో స్మార్ట్ నిధులు డైవర్ట్ చేస్తే నిలదీసి అభివృద్ధి పనులకు వెచ్చించేలా చేశా
- లేకుంటే వరంగల్ మాదిరిగా కరీంనగర్ కూడా వానొస్తే ఆగమాగమే
- కరీంనగర్ అభివృద్ధి పై చర్చకు సిద్ధం
- మీకు దమ్ముంటే కరీంనగర్ కు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి
- బీజేపీని గెలిపిస్తే కరీంనగర్ కు మరిన్ని నిధులు ఇస్తానని ప్రధాని హామీ ఇచ్చారు
- సరికొత్త మాస్టర్ ప్లాన్ తో నగర అభివృద్ధికి దోహదపడదాం...
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్...
- 9, 39, 40, 62, 63, 64 డివిజన్ల బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజప్తి చేసిన కేంద్ర మంత్రి

కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 03:

"వాళ్లకి (కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు) పైసలు కావాలి.. మాకు ప్రగతి కావాలి. వాళ్లకు మీ జాగాలు కావాలి.. మాకు మీ బాగోగులు కావాలి...వాళ్లకు అవినీతి పనులు కావాలి. మాకు ఆదర్శమైన పాలన కావాలి. ఆలోచించి ఓటేయండి" కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.1500 కోట్లు తెచ్చానని, ఈ వివరాలన్నీ బుక్ లెట్ ప్రింట్ చేసి ఇంటింటికీ




పంపిస్తున్నానని చెప్పారు. ఈ బుక్ లెట్ వివరాలు తప్పయితే తనపై కేసు పెట్టుకోవచ్చని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని నిధులు ఖర్చు చేశారో దమ్ముంటే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మంగళవారం రోజున సాయంత్రం కరీంనగర్ లోని కోతిరాంపూర్ చౌరస్తాలో, పాత లేబర్ అడ్డా సమీపంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. మాజీ మేయర్ సునీల్ రావుతోపాటు 9, 39, 40, 62, 63, 64 డివిజన్ల అభ్యర్థులు బండారు గాయత్రి, పసుపులేటి శివానందం, కాసర్ల లక్ష్మీ నర్సవ్వ, పెద్దపల్లి శ్రీలేఖ, దేశ శిల్పా వేదం, గాదె శ్రీలేఖ పక్షాన ప్రచారం నిర్వహించారు. ఈ 6 డివిజన్ల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. సంజయ్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు....

భూ రాక్షసుల సమితికి రెండే లక్ష్యాలు. ఎవరి పొట్ట కొట్టాలి. ఎట్లా పైసలు సంపాదించాలి. ఈ రెండే వాళ్ళ నినాదాలు. అందుకోసమే.. ఓట్లప్పుడు మీకు దండాలు పెడతారు. నటించడం లేదు.. నటనలో జీవిస్తున్నారు. ఎన్నికలైపోంగనే ఇగ మీ జీవితాలతో ఆటలాడుకుంటారు. బీఆర్ఎస్ నేతలు కరీంనగర్ చుట్టుపక్కల జాగాలన్నీ కబ్జా చేశారు. గతంలో బీఆర్ఎస్ కు ఓట్లేసి గెలిపిస్తే సగం మంది కబ్జాలు, నేరాలు చేసి జైలుకు పోయారు. సిగ్గు లేకుండా వాళ్లకే టిక్కెట్లు ఇస్తున్నారు.

ఇగ కాంగ్రెస్ గురించి చెప్పుకోవడమే దండుగ. అది కాంగ్రెస్ కాదు...'ఖాన్' గ్రేస్... ఆ పార్టీకి ప్రజల గ్రేస్ (అనుగ్రహం) లేదు. అసలా పార్టీయే రేసులో లేదు. మహిళలకు నెలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇయ్యలే. 6 గ్యారంటీలను అమలు చేయకుండా నిలువునా మోసం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా లేదు. రెండేళ్ల పాలనలో కరీంనగర్ కు చిల్లిగవ్వ ఇయ్యలే. నన్ను కోసినా, నా తల నరికినా ఒక్క పైసా రాదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారు. మళ్లీ ఓట్లేసి కాంగ్రెస్ ను గెలిపిస్తే పైసలు ఎలా తెస్తారు? ఎట్లా అభివృద్ధి చేస్తారో ఆలోచించండి. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే.. కేంద్ర నిధుల్లో కమీషన్లు దండుకోవడంతో పాటు మీ పుస్తెల తాడును కూడా గుంజుకు పోయే ప్రమాదముంది. ఏ సర్వే చూసినా కరీంనగర్ లో వార్ వన్ సైడ్ అని సర్వే నివేదికలన్నీ చెబుతున్నాయి... అందుకే 66 డివిజన్లలో 386 మంది బీజేపీ నేతలు నామినేషన్లు దాఖలు చేశారంటే.. ఎంత డిమాండ్ ఉందో, బీజేపీ గ్రాఫ్ ఎట్లా ఉందో అర్థం చేసుకోవాలని కోరుతున్నా... ఇగ కరీంనగర్ కు బండి సంజయ్ ఏం చేశాడని, నయాపైసా అయినా తెచ్చారా అని కొంతమంది మాట్లాడుతున్నరు.... అక్కా, అన్నా, అవ్వా... మీకు ఈ బుక్ లెట్ అందినయా?... రాకుంటే పంపిస్తున్నా. కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.1500 కోట్లు తీసుకొచ్చిననని గల్లా ఎగరేసి గర్వంగా చెబుతున్నా. నేను ఏం అభివృద్ధి చేశాను? ఏయే పనులు చేశాను? ఎన్ని నిధులు తెచ్చానో... ఆ వివరాలన్నీ ఈ బుక్ లెట్ లో ఉన్నాయి. వాటిని ఇంటింటికీ పంపుతున్నా... ఈ బుక్ లో ఉన్న వివరాలు తప్పయితే నాపై కేసు పెట్టుకోవచ్చని సవాల్ చేస్తున్నా..... బీఆర్ఎస్, కాంగ్రెస్ నిజంగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తే ఎందుకు ఆ వివరాలను ఎందుకు బయటపెట్టడం లేదు?

అంతెందుకు ....కోతిరాంపూర్ చౌరస్తా నిలబడ్డాం..



ఇక్కడ కన్పించే లైట్ల పైసలన్నీ స్మార్ట్ సిటీ నిధులతో వేసినవే.. అంబేద్కర్ స్టేడియం నుంచి గణేష్ నగర్ రోడ్డు దాకా అప్పుడెట్ల ఉండేదో, ఇప్పుడెట్లా ఉందో ఒక్కసారి యాది జేసుకోండి.. అసలు ఈ రోడ్డు ఇంత బాగా అయితుందని ఊహించలేదని ఇక్కడి ప్రజలే చాలా సార్లు నాతో చెప్పారు. ఇదంతా ఎట్లా సాధ్యమైంది? మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సాధ్యమైంది.

ఒకప్పుడు ముంపు ప్రాంతంగా ఉన్న అల్కాపురి కాలనీ ఇప్పుడు మినీ బంజరా హిల్స్ లెక్క ఎట్లా మారింది? వీధుల్లో సీసీ రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ ఎట్లా మెరుగైంది? ఇటువైపు పెద్దపోచమ్మ టెంపుల్ రోడ్డు ఏ పైసలతో నిర్మించారు? ....కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులే కారణం.

కోతి రాంపూర్ నుంచి కట్టరాంపూర్ వరకు రోడ్డు నిర్మాణం గిద్ద పేరిమళ టెంపుల్ వరకు పూర్తయింది. స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులు ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో మధ్యలోనే ఆగిపోయినయ్. 39వ డివిజన్లో చాలా సిసి రోడ్ల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినం. కానీ ఈ ప్రభుత్వము వాటికి నిధులు ఇవ్వకుండా డైవర్ట్ చేస్తుంది. మీ అందరి ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్ లో బిజెపి అధికారంలోకి రాగానే మొదటగా ఈ పెండింగ్ పనులు పూర్తి చేయిస్తాం.

డంపింగ్ యార్డ్ దుస్థితికి మొదటి దోషి బీఆర్ఎస్సే. డంపింగ్ యార్డ్ ను అక్కడ నుంచి తొలగించాలని మీ తరపున కొట్లాడినం. ఆనాటి సీఎంకు కూడా లేఖలు రాసిన. కానీ పట్టించుకోలే. మీరు నన్ను రెండోసారి గెలిపించినంక కేంద్ర పట్టాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ గారిని కరీంనగర్ తీసుకొచ్చి వచ్చినం. 50 కోట్ల నిధులు వచ్చినయ్. స్మార్ట్ సిటీలో అక్కడ ఉన్న చెత్తను అప్పటికప్పుడు బయోమైనింగ్ చేసినందుకు 18 కోట్లు కూడా కేంద్ర నిధులు రడీగా ఉన్నయ్. టెండర్ పని కూడా పూర్తయింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపకుండా కావాలని జాప్యం చేస్తుంది.



నాడు బిఆర్ఎస్, ఈనాడు కాంగ్రెస్ ఇద్దరూ ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాత్రి అయిందంటే మీకు అక్కడి నుంచి వచ్చే పొగ వల్ల ఎంత కాలుష్యం ఇబ్బంది ఉందో, దుర్వాసనతో ఎంతగా అల్లాడుతున్నారో నాకు తెలుసు. మీకు మాట ఇస్తున్నా....మీరు ఆశీర్వదించి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బిజెపికి అప్పగించిన వెంటనే సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా. రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి మీ ప్రాణాలను, మీ ఆరోగ్యాలను కాపాడుకుంటా...

జ్యోతి నగర్.. విద్యానగర్.. పారమిత స్కూల్.. లేబర్ గడ్డ.. మంకమ్మ తోట.. ఈ ప్రాంతాలు ఒకప్పుడు ఎట్లా ఉండే ఇప్పుడు ఎట్లా ఉన్నాయో ఒక్కసారి యాది జేస్కోండి. వానొస్తే వీధులన్నీ మోకాళ్ళ మటుకు నీళు ండేవి. రోడ్డేదో కాలువేదో తెల్వకపోయేది. మీ అందరికీ తెలుసు ఈ పక్కనే ఉన్న కురుమవాడలో వర్షం పడితే ఆ కాలువలో వరద నీళ్లలో పడి ఒక అమ్మాయి కొట్టుకుపోయింది.

రాంనగర్ మంకమ్మ తోట రోడ్లు ఇయాళ ఎంత బాగున్నయో మీకు తెలుసు... ఇక్కడ కూడా మట్టి కనపడకుండా సిసి రోడ్లు వేసిన్రు.. ఇదంతా ఎట్లా సాధ్యమైంది? మోదీ ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతోనే కదా... రోడ్ల పక్కన ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచింది. ఈ నిధులతోనే సంతోషిమాత టెంపుల్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఉన్న కెనాల్ ను వెడల్పు చేసి పైన స్లాబ్ వేశాం. ఎంత పెద్ద వర్షం పడ్డా.. కొద్దిసేపట్లోనే నీరంతా కాలువల ద్వారా కిందికి వెళ్లే విధంగా ఇక్కడి రోడ్డు రూపులేఖలు మార్చినం. పాత కష్టాలను తీర్చినం.

గతంలో స్మార్ట్ సిటీ నిధులతో ప్రతిపాదనలు పెట్టిన పలు రోడ్డు పనులు పెండింగ్లో ఉన్నాయి. బీజేపీని ఆశీర్వించి మేయర్ పీఠాన్ని అప్పగిస్తే వాటన్నింటిని కూడా గుర్తించి అతి త్వరలోనే ఈ డివిజన్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతాను. ఈ ప్రాంత ప్రజలకు ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చినా నేను అందుబాటులో ఉంటాను.

గత బిఆర్ఎస్ పార్టీ స్మార్ట్ నిధులను డైవర్ట్ చేస్తే నేనే పార్లమెంట్ అర్బన్ డెవలప్ మెంట్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో నేనే నిలదీసిన. డైవర్ట్ చేసిన పైసలు వెంటనే స్మార్ట్ సిటీ పనులకు ఖర్చు చేయకపోతే వడ్డీతోసహా వసూలు చేయిస్తానని హెచ్చరిస్తే దిగొచ్చిరు. అందుకే ఇయాళ కరీంనగర్ ఇంత అభివృద్ధి అయ్యిం.. ఆ పక్కనే ఉన్న వరంగల్ కూడా స్మార్ట్ సిటీ కింద ఎంపికైంది. కానీ ఆడకూడా బీఆర్ఎసోళ్లు నిధులను డైవర్ట్ చేసిన్రు. చినుకు పడితే పడవలేసుకుని పోవాల్సిన దుస్థితి. వానొస్తే ఇండ్లన్నీ చెరువులైతన్నయ్.

అయితే.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద పైసల్లేవ్. కమీషన్ల కోసం కేంద్ర నిధులను కూడా అడ్డుకుంటోంది. అందుకే మన కరీంనగర్ ను మనమే బాగు చేసుకుందాం. ఒక్కసారి బిజెపికి అవకాశం ఇచ్చి చూడండి నగర రూపురేఖలను మారుద్దాం. సరికొత్త మాస్టర్ ప్లాన్ తో నగర అభివృద్ధికి దోహదపడదాం...

# బీఆర్ఎస్ = భూ రాక్షసుల సమితి

నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తే ఎందుకు ఆ వివరాలను ఎందుకు బయటపెట్టడం లేదు?

అంతెందుకు ....మనం నిలబడ్డ ఈ రోడ్డు.. పైన కల్పించే లైట్ల పైసలన్నీ స్మార్ట్ సిటీ నిధులతో వేసినవే.. అంబేద్కర్ స్టేడియం నుంచి గణేష్ నగర్ రోడ్డు దాకా అప్పుడెట్ల ఉండేదో, ఇప్పుడెట్లా ఉందో ఒక్కసారి యాది జేసుకోండి.. అసలు ఈ రోడ్డు ఇంత బాగా అయితుందని ఊహించలేదని ఇక్కడి ప్రజలే చాలా సార్లు నాతో చెప్పారు. ఇదంతా ఎట్లా సాధ్యమైంది? మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సాధ్యమైంది.

ఒకప్పుడు ముంపు ప్రాంతంగా ఉన్న అల్కాపురి కాలనీ ఇప్పుడు మినీ బంజరా హిల్స్ లెక్క ఎట్లా మారింది? వీధుల్లో సీసీ రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ ఎట్లా మెరుగైంది? ఇటువైపు పెద్దపోచమ్మ టెంపుల్ రోడ్డు ఏ పైసలతో నిర్మించారు? కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులే కారణం.

కోతి రాంపూర్ నుంచి కట్టరాంపూర్ వరకు రోడ్డు నిర్మాణం గిద్ద పేరిమళ టెంపుల్ వరకు పూర్తయింది. స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులు ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో మధ్యలోనే ఆగిపోయినయ్. 39వ డివిజన్లో చాలా సిసి రోడ్ల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినం. కానీ ఈ ప్రభుత్వము వాటికి నిధులు ఇవ్వకుండా డైవర్ట్ చేస్తుంది. మీ అందరి ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్ లో బిజెపి అధికారంలోకి రాగానే మొదటగా ఈ పెండింగ్ పనులు పూర్తి చేయిస్తాం.

డంపింగ్ యార్డ్ దుస్థితికి మొదటి దోషి బీఆర్ఎస్సే. డంపింగ్ యార్డ్ ను అక్కడ నుంచి తొలగించాలని మీ తరపున కొట్లాడినం. ఆనాటి సీఎంకు కూడా లేఖలు రాసిన. కానీ పట్టించుకోలే. మీరు నన్ను రెండోసారి గెలిపించినంక కేంద్ర పట్టాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ గారిని కరీంనగర్ తీసుకొచ్చి



వచ్చినం. 50 కోట్ల నిధులు వచ్చినయ్. స్మార్ట్ సిటీలో అక్కడ ఉన్న చెత్తను అప్పటికప్పుడు బయోమైనింగ్ చేసినందుకు 18 కోట్లు కూడా కేంద్ర నిధులు రడీగా ఉన్నయ్. టెండర్ పని కూడా పూర్తయింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపకుండా కావాలని జాప్యం చేస్తుంది.

నాడు బిఆర్ఎస్, ఈనాడు కాంగ్రెస్ ఇద్దరూ ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాత్రి అయిందంటే మీకు అక్కడి నుంచి వచ్చే పొగ వల్ల ఎంత కాలుష్యం ఇబ్బంది ఉందో, దుర్వాసనతో ఎంతగా అల్లాడుతున్నారో నాకు తెలుసు. మీకు మాట ఇస్తున్నా....మీరు ఆశీర్వదించి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బిజెపికి అప్పగించిన వెంటనే సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా. రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి మీ ప్రాణాలను, మీ ఆరోగ్యాలను కాపాడుకుంటా...

బీఆర్ఎస్ అంటే భూ రాక్షసుల పార్టీ. 10 ఏళ్లు అధికారంలో ఉన్నంత కాలం కరీంనగర్ తో పాటు కరీంనగర్ చుట్టుపక్కల కనబడ్డ భూములన్నీ కబ్జాలు చేసి ఎట్లా ఆగమాగం చేసారో మీ అందరికీ తెలుసు. ఇక్కడ బీఆర్ఎస్ కార్పొరేటర్ కొందరుఅందిన కాడికి భూమిని స్వాహా చేసి.. తప్పుడు పత్రాలు సృష్టించి పేదల పొట్టన కొట్టారు. నేనే వాళ్లందరినీ జైలుకు పంపిన. పొరపాటున ఈసారి కూడా బీఆర్ ఎసోళ్లకు ఓటు వేశారో.... మీ ఇంట్లపడి దోచుకుంటరు. మీ పుస్తెల తాళ్లు కూడా కొట్టకపోతరు. ఈడ నిలబడి ఉన్న మీ రెండు అడుగుల జాగ కూడా మాదే అంటారు. వాళ్లను ఇంకా నమ్ముకుంటే ...మీ ఇల్లును కూడా అమ్ముకుంటారు..

ఎందుకంటే....వాళ్లకి పైసలు కావాలి.. మాకు ప్రగతి కావాలి. వాళ్లకు మీ భూమి జాగలు కావాలి.. మాకు మీ బాగోగులు కావాలి...వాళ్లకు అవినీతి పనులు కావాలి. మాకు ఆదర్శమైన పాలన కావాలి. అందుకే ఆలోచించండి. బిజెపి కి అవకాశం ఇవ్వండి. ఈ రోజు కరీంనగర్ అభివృద్ధి మీ కళ్ళ.ముందు కనిపిస్తుంది. ఎట్లా కుట్రాలు చేయాలనే విషయంలో వాళ్ళు పీహెచ్డీలు చేశారు.. ఎవరిని ఎట్ల ముంచాలనే విషయంలో వాళ్ళు డబుల్ డిగ్రీలు చేశారు.

భూ రాక్షసుల సమితికి రెండే లక్ష్యాలు. ఎవరి పొట్ట కొట్టాలి. ఎట్లా పైసలు సంపాదించాలి. ఈ రెండే వాళ్ళ నినాదాలు. అందుకోసమే.. ఓట్లప్పుడు మీకు దండాలు పెడతారు. తర్వాత మీ జీవితాలతో ఆటలాడుకుంటారు. ఈ భూ రాక్షసుల మీద పోలీస్ స్టేషన్లలో 2 వేల 600 కుపైగా ఫిర్యాదులు అందాయంటే వీళ్ళ అరాచకాలు ఏ విధంగా సాగాయో గుర్తించండి. పొరపాటున ఇట్లాంటోళ్లను పాపం పోనీలే జాలి చూపి ఓట్లేస్తే... మనకు పాపం తగులుతది. అందుకే.. ఈ ఒక్క సారి ఆలోచించి నిర్ణయం తీసుకోండి.

ఇగ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పనక్కర్లేదు. ప్రభుత్వం వద్ద పైసల్లేవు. 6 గ్యారంటీలను అమలు చేయడం లేదు. నన్ను కోసినా నయాపైసా లేదని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే చెప్పిండు. మరి కాంగ్రెస్ ను గెలిపిస్తే.. కరీంనగర్ అభివృద్ధికి ఎక్కడి నుండి తీసుకొస్తారు? దొంగ నోట్లు ఏమైనా ముద్రిస్తారా?... పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి కావాలంటే ఏం చేస్తారు? బీజేపీని గెలిపించి మేయర్ పీఠం అప్పగిస్తే.... కరీంనగర్ కు ఎన్ని వందల కోట్లు అయినా నేనిస్తానని ప్రధాని మోదీ చెప్పారు. ఇప్పటి వరకు వచ్చిన పైసలన్నీ కేంద్రం ఇచ్చినవే. పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే కార్పొరేటర్లను ఢిల్లీ తీసుకెళ్లి మోదీని కలిసి పైసలు తీసుకొచ్చే బాధ్యత నాది... ఇగ బీఆర్ఎస్ కు ఓట్లేస్తే డ్రైనేజీలో వేసినట్లే... ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను నిలదీయండి. భూకబ్జాలతో ప్రజలను అరిగోస పెట్టిన బీఆర్ఎస్ ను, దొంగ హామీలతో నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ను నిలదీయండి


10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం సాధించారో, ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని సవాల్ విసురుతున్నా... మేం ఏం చేశామో ఎన్ని నిధులు తెచ్చామో బుక్ లెట్ ప్రింట్ చేసిన. వాటిపై చర్చించేందుకు సిద్ధం.. కమీషన్ల పేరుతో సర్వనాశనం చేస్తున్నరు. నేను ఢిల్లీ నుండి నిధులు తెస్తే... వాళ్లు కొబ్బరికాయ కొట్టి మేమే నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు. పైగా బండి సంజయ్ నయాపైసా తెచ్చినట్లు చూపినా మూట ముల్లె సర్దుకుని కరీంనగర్ వదిలివెళ్లిపోతానని మాట్లాడుతున్నడు. ఈ బుక్ లెట్ ను ఆయనకు పంపించిన. మరి సదువుకుని కరీంనగర్ వదిలి వెళ్లిపోతారో లేదో ఆలోచించుకోవాలి. కరీంనగర్ లో 56 మంది కార్యకర్తలకే టిక్కెట్లు ఇచ్చాం. వాళ్లు దేశం కోసం, ధర్మం కోసం కొట్లాడే కార్యకర్తలు. కొన్ని రాజకీయ సమీకరణలు, గెలుపు అవకాశాల దృష్ట్యా టిక్కెట్లు రాకపోవచ్చు. అంతమాత్రాన నిరాశ పడాల్సిన పనిలేదు. ఎవరికైనా టిక్కెట్ రాకపోతే వారికి పార్టీ పరంగా న్యాయం చేస్తాం.

కరీంనగర్లో కాంగ్రెస్ అంటే 'ఖాన్' గ్రేస్ పార్టీగా మారిపోయింది. అసలా పార్టీకి గ్రేస్ లేనే లేదు. ఈ ఎన్నికల్లో అసలు రేస్ లోనే లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మూడో స్థానం కోసమే పోటీ పడుతున్నయ్. కరీంనగర్లో కాంగ్రెస్ కు లీడర్ ఎవరంటే చెప్పలేని దుస్థితి.

ఇయ్యాల ఒక లీడర్ చేతుల ఆ పార్టీ ఉంటది. మల్ల గంట తరువాత ఇంకొకాయన వచ్చి నేనే ఇక్కడ లీడర్. నా చేతుల్లోనే పార్టీ ఉందని అంటడు. అసలా పార్టీ ఇక్కడ ఎవరి చేతిలో ఉందో పైనున్న కాంగ్రెసోళ్లకే తెల్వదు. అట్లాంటోళ్ల చేతుల్లో మన కార్పొరేషన్ ను పెడితే పరిస్థితి ఏందో మీరే ఆలోచించండి. అనవసరంగా ఆగం కావొద్దు మనం.. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి. ప్రభుత్వం వద్ద పైసల్లేవు. జీతాలియ్యడానికే పైసల్లేవు. అభివృద్ధి పనులకు అణా పైసలిచ్చే పరిస్థితి లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలియ్యకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు సదువుకు దూరమైన్రు. ఆరోగ్యశ్రీ బకాయిలియ్యకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సకు దూరమై లక్షల మంది పేదలు అరిగోస పడుతున్నరు. పిట్టల్లా రాలిపోతున్నరు. 6 గ్యారంటీలకు దిక్కులేదు.. మేనిఫెస్టో హామీలను గాలికొదిలేసిన్రు... సిగ్గు లేకుండా ఎన్నికలై పోంగనే ఇంటి పన్నులు, ఆర్టీసీ ఛార్జీలు పెంచి మీ నడ్డి విరగ్గొట్టడానికి సిద్ధమైనరు.... ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నరో నిలదీయండి.

నేను కోరేదొక్కటే..... నాకు మీరే బలం.. నాకు మీరే బలగం... మనమంతా కాషాయ జెండా పట్టుకుని.. ధర్మంతో ముందుకు సాగుదాం. ఆదర్శం గా.. అన్యాయంగా.. అవినీతి పరంగా మీ ముందుకు వచ్చే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడించశీడి. 11 ఏళ్ల మోదీ అభివృద్ధికి, 10 ఏళ్ల బీఆర్ఎస్ అవినీతికి మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధమిది. రెండేళ్ల పాలనలో చిల్లి గవ్వ కూడా ఇవ్వని కాంగ్రెస్ కు, రెండేళ్లలో అభివృద్ధి పనుల కోసం వందల కోట్లు కేటాయించిన బీజేపీకి మధ్య జరుగుతున్న యుద్ధమిది. కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు తెచ్చి యుద్ధం చేసే బీజేపీకి కత్తి ఇస్తారా?... డాంబికాలు చెప్పి మోసం చేసే కాంగ్రెస్, బీఆర్ఎస్ కు పట్టం కడతారా?... ఆలోచించాలని కోరుతున్నా...

# బాల కార్మికత్వం నిర్మూలన ఒక సామాజిక బాధ్యత




హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 03:
బాల్యం అనేది ప్రతి పిల్లవాడి జీవితంలో అత్యంత విలువైన దశ. ఆ వయస్సులో పాఠశాలలు, పుస్తకాలు, ఆటపాటలు, కలలు ఉండాలి. కానీ సమాజంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ చిన్నారులు చదువుకు దూరమై, కఠినమైన పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఇదే మన సమాజం ఎదుర్కొంటున్న పెద్ద సవాలు.

బాల కార్మికత్వం లక్షణాలు:
పేదరికం, కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, అవగాహన లోపం, వలస జీవితం వంటి కారణాలు పిల్లలను పనిలోకి నెట్టేస్తున్నాయి. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకంటే తక్షణ ఆదాయానికే ప్రాధాన్యం ఇవ్వడం కూడా ఈ సమస్యకు ఒక కారణం. ఫలితంగా పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటోంది. భారత రాజ్యాంగం, బాలల హక్కుల చట్టాలు స్పష్టంగా చెప్పేది ఒక్కటే 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం నేరం. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో ఈ చట్టాలు పూర్తిగా అమలవడం లేదు. హోటళ్లలో, దుకాణాల్లో, పరిశ్రమల్లో, నిర్మాణ పనుల్లో, గృహ పనుల్లో ఇంకా అనేక మంది పిల్లలు కనిపిస్తూనే ఉన్నారు. బాల కార్మికత్వం వల్ల ఒక తరం భవిష్యత్తే అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. చదువు లేకుండా, నైపుణ్యాలు అభివృద్ధి చెందకుండా పెరిగే పిల్లలు రేపటి సమాజానికి బలమైన పౌరులుగా మారలేరు. అందుకే బాల కార్మికత్వం నిర్మూలన అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు మన అందరి సామాజిక బాధ్యత. ఈ దిశగా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పోలీస్ శాఖ, కార్మిక శాఖ కలిసి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. "ఆపరేషన్ ముస్కాన్" ; 'ఆపరేషన్ స్మైల్' వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా పిల్లలను పనుల నుంచి విడిపించి, మళ్లీ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. అలాగే తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, సంక్షేమ పథకాలను అందించడం ద్వారా పిల్లల భవిష్యత్తును రక్షించే ప్రయత్నం జరుగుతోంది. బాల కార్మికత్వ నిర్మూలన ఉద్యమంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సంస్థ అధినేత భువన్ రిభు దేశవ్యాప్తంగా బాలల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు.




ఆయన నాయకత్వంలో దేశవ్యాప్తంగా సుమారు 420 స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ విభాగాలు, పోలీస్ శాఖ, న్యాయవ్యవస్థ, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకుని వేలాది బాల కార్మికులను రక్షించింది. నేటికీ రక్షిస్తుంది. భువన రిభు గారి ప్రధాన విజయాల్లో బాల కార్మికత్వం, బాల అక్రమ రవాణా, బాల దోపిడీ వంటి సమస్యలపై దేశవ్యాప్తంగా అవగాహన పెంచడం ఒకటి. చట్టాల అమలును బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషి వల్ల అనేక రాష్ట్రాల్లో బాలల రక్షణ వ్యవస్థ మరింత ప్రభావవంతంగా మారింది. పిల్లలను కేవలం రక్షించడం మాత్రమే కాకుండా, వారికి పునరావాసం, విద్య, గౌరవమైన జీవితం అందేలా దీర్ఘకాలిక చర్యలు తీసుకోవడం ఈ సంస్థ ప్రత్యేకత. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ చేపట్టిన కార్యక్రమాలు అనేకమంది పిల్లల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాయి. బాల్యం తిరిగి పొందిన ఆ చిన్నారుల చిరునవ్వులే ఈ ఉద్యమానికి నిజమైన విజయ సూచికలు.




బాల కార్మికత్వం నివారణకు సూచనలు / మార్గాలు:
1. విద్యకు ప్రాధాన్యం:
ప్రతి పిల్లవాడిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి, నిరంతరంగా చదువు కొనసాగించేలా చూడాలి.
2. తల్లిదండ్రులకు అవగాహన:
బాల కార్మికత్వం వల్ల కలిగే నష్టాలపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.
3. పేదరిక నిర్మూలన పథకాలు:
ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలి.
4. చట్టాల కఠిన అమలు:
బాల కార్మికులను నియమించే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
5. సామాజిక భాగస్వామ్యం:
గ్రామస్థాయి కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పిల్లల రక్షణకు కృషి చేయాలి.
6. వలస కుటుంబాలపై ప్రత్యేక దృష్టి:
వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయాలి.
7. ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం:
బాల కార్మికులు కనిపిస్తే చైల్డ్‌లైన్ 1098 లేదా సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలి.
8. పునరావాసం & కౌన్సిలింగ్:
పనుల నుంచి విడుదలైన పిల్లలకు కౌన్సిలింగ్, బ్రిడ్జ్ కోర్సులు అందించాలి.
9. మీడియా & ప్రచారం:
బాల కార్మికత్వం వ్యతిరేక సందేశాలను మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి.
10. పిల్లల హక్కుల పరిరక్షణ:
ప్రతి చిన్నారికి భద్రత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించే వాతావరణం రూపొందించాలి.

బాలల హక్కుల కోసం అంకితమైన నాయకుడు భువన్ రిభు.
పిల్లల హక్కుల పరిరక్షణ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు, అది ఒక ఉద్యమం. ఆ ఉద్యమానికి భారతదేశంలో బలమైన నాయకత్వాన్ని అందిస్తున్న వ్యక్తి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) ప్రాజెక్ట్ అధినేత భువన్ రిభు. ఆయన తన జీవితాన్ని బాలల హక్కుల కోసం అంకితం చేసి, వేలాది మంది పిల్లల జీవితాల్లో వెలుగులు నింపారు. భువన్ రిభు భారతదేశంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల అక్రమ రవాణా నివారణ, బాలల రక్షణ, పునరావాసం వంటి అంశాలపై అహర్నిశలు కృషి చేస్తున్నారు. పిల్లలు పని చేయడానికి కాదు, చదవడానికి, ఆడుకోవడానికి, గౌరవంతో జీవించడానికి పుట్టారని ఆయన బలంగా నమ్ముతారు.
ఈ ఆలోచనతోనే ఆయన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె ఆర్ సి) అనే జాతీయ స్థాయి ఉద్యమాన్ని స్థాపించారు. ఈ వేదిక ద్వారా దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖలు, పోలీస్ విభాగాలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, స్వచ్ఛంద సంస్థల మధ్య సమన్వయం ఏర్పడి, పిల్లల రక్షణ మరింత ప్రభావవంతంగా మారింది. భువన్ రిభు నాయకత్వంలో వేల సంఖ్యలో బాల కార్మికులను రక్షించి, వారికి విద్య, పునరావాసం మరియు భద్రత కల్పించారు. అలాగే ఆపరేషన్ స్మైల్, పిల్లల అక్రమ రవాణా కార్యక్రమాల అమలులో ఆయన కీలక మార్గదర్శకుడిగా నిలిచారు. ఈ కార్యక్రమాల ద్వారా కనిపించకుండా పోయిన పిల్లలను గుర్తించి, వారి కుటుంబాలకు తిరిగి చేర్చడం సాధ్యమైంది.
పిల్లల హక్కుల పరిరక్షణలో చట్టాల అమలు చాలా ముఖ్యమని గుర్తించిన భువన్ రిభు, సంబంధిత అధికారులకు శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చట్టాల బలోపేతానికి కూడా విశేషంగా కృషి చేశారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు బాలల పరిరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే ఆయన లక్ష్యం.
ఆయన చేసిన సేవలకు గాను దేశీయంగా, అంతర్జాతీయంగా అనేక ప్రశంసలు లభించాయి. అయినప్పటికీ, అవార్డుల కంటే ఒక పిల్లవాడి చిరునవ్వే తనకు గొప్ప గుర్తింపని ఆయన భావిస్తారు.
"పిల్లల భవిష్యత్తే దేశ భవిష్యత్తు" అనే నినాదంతో భువన్ రిభు సమాజాన్ని నిరంతరం చైతన్యపరుస్తూ ముందుకు సాగుతున్నారు. భువన్ రిభు వంటి నాయకుల కృషి వల్లే నేడు వేలాది మంది పిల్లలు బాల్యాన్ని కోల్పోకుండా, హక్కులతో కూడిన జీవితం పొందుతున్నారు. ఆయన సేవలు పిల్లల హక్కుల ఉద్యమంలో ఒక ప్రేరణగా నిలుస్తాయి.






## పరీక్ష లో సమయంలో ఒత్తిడికి లోను కావద్దు

- ఇష్టంగా చదవండి..అర్థంచేసకుని రాయండి
- చదువు పేదరికాన్ని జయించే శక్తి ఇస్తుంది
- విద్యార్థులకు వసతులు కల్పనలో నిర్లక్ష్యం వద్దు
- బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్

**నల్లగొండ,ఫిబ్రవరి3( వెలుతురు):**
పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఇష్టంగా చదవాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ శ్రీధర్ అన్నారు. బీసీ గురుకుల, హాస్టల్ విద్యార్థులకు 8వ తరగతి నుంచే ఇంగ్లీష్ లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. మంగళవారం నల్లగొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్స్, గురుకుల విద్యాసంస్థల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల్లో వెనుకబడటానికి ప్రధాన కారణం ఇంగ్లీష్ భాషపై సరైన అవగాహన లేకపోవడమేనని పేర్కొన్నారు.విద్యార్థుల్లో చిన్న తరగతుల నుంచే రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ స్కిల్స్‌ను పెంపొందించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. 8 వ తరగతి నుంచే ఇంగ్లీష్‌పై పట్టు సాధిస్తే టెన్త్, ఇంటర్ దశలో పరీక్షల భయం తగ్గి మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు. సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే గురుకుల విద్యా విధానం మెరుగైనదని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన వాతావరణం, నాణ్యమైన బోధన, వ్యక్తిగత శ్రద్ధ లభిస్తోందని అన్నారు.గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థుల అకడమిక్ ప్రగతితో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం జరుగుతోందని, ఈ విధానాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. మహాత్మా జ్యోతిరావు పూలే సెక్రెటరీ బడుగు సైదులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీషు, మ్యాథ్స్ శిక్షణ, ప్రత్యేక తరగతులు నిర్వహించి భవిష్యత్తులో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో విజయం సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఆహార పదార్థాలు కల్తీ జరగకుండా సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు . పేరెంట్స్ మీటింగ్ తప్పక పెట్టాలని , సొంత బిల్డింగ్ ఉన్న హాస్టల్లో మౌలిక సదుపాయాలు కావలసిన రిపేరు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఏ సంజీవ, ఉమ్మడి జిల్లాల ఆర్ సి వో స్వప్న , సంబంధిత శాఖాధికారులు, హాస్టల్ ఆఫీసర్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## భద్రకాళిని దర్శించుకున్న పవన్ సతీమణి

**వరంగల్,ఫిబ్రవరి3( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి విచ్చేసిన అన్నా లెజినోవాకు.. ఆలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న స్వాగతం పలికారు. తొలుత ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ స్నపన మండపంలో ముఖ్యఅర్చకులు వెంకటనాగరాజ శర్మ, వేదపండితులు ప్రదీప్ కుమార్ శర్మ మహదాశీర్వచనం పలికి.. అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఫోన్ ట్యాపింగ్ తేలుతుందా...ముంచుతుందా




**హైదరాబాద్,ఫిబ్రవరి 3( వెలుతురు):**
తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్న కీలకమైన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కీలక దశకు చేరుకుంది. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను ప్రత్యేక దర్యాప్తు బృందం నాలుగున్నర గంటలకు పైగా సుదీర్ఘంగా విచారించింది. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రారంభమైన ఈ విచారణలో కేసీఆర్‌కు సిట్ అధికారులు పలు ప్రశ్నలు సంధించినట్లు సమాచారం.గతంలో సాక్షులిచ్చిన ఆధారాలు ముందు పెట్టి మాజీ సీఎం కేసీఆర్ ను సిట్ బృందం ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు దగ్గర నుంచి ఫోన్ ట్యాపింగ్ వరకూ అన్ని అంశాలపైనా ప్రశ్నలు వేసినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ ఆదేశాలు ఎవరి సూచనలతో జారీ అయ్యాయనే విషయంపై, నిర్ణయ ప్రక్రియలో కేసీఆర్ పాత్రపై సిట్ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.ఫోన్ ట్యాపింగ్ చేయమని ఆదేశాలు జారీ చేశారా..? అని కేసీఆర్‌ని సిట్ బృందం ప్రశ్నించినట్లు తెలుస్తోంది.'ఫోన్ ట్యాపింగ్ చేయమని ఇంటెలిజెన్స్ అధికారులకు మీరు స్వయంగా ఆదేశాలు జారీ చేశారా?' అనే ప్రశ్నను స్పష్టంగా అడిగినట్లు సమాచారం. ఈ అంశంపై కేసీఆర్ నుంచి క్లారిటీ తీసుకునేందుకు సిట్ అధికారులు తీవ్రంగా ప్రయత్నించినట్లు తెలిసింది. ఏ సంవత్సరం నుంచి ఫోన్ ట్యాపింగ్ మొదలైంది..? అనే విషయాలపై సిట్ అధికారులు ప్రత్యేకంగా ఆరా తీశారు.'ఏ సంవత్సరం నుంచి ఫోన్ ట్యాపింగ్ చేయమని చెప్పారు?, అది సాధారణ భద్రత కోసమా..? లేక రాజకీయ అవసరాల కోసమా..?' అంటూ పలు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ చేశారా..?.. వారి ఫోన్లు ట్యాప్ చేయమని ఆదేశాలు ఇచ్చారా..? అంటూ సిట్ అధికారులు నేరుగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ ప్రశ్నలపై కేసీఆర్ ఇచ్చిన సమాధానాలు ఈ కేసులో తమ దర్యాప్తునకు కీలకంగా మారనున్నాయని సిట్ అధికారులు భావిస్తున్నారు.ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు వ్యవహారం కూడా సిట్ అధికారుల విచారణలో ప్రధాన అంశంగా మారింది. పదవీకాలం ముగిసిన ప్రభాకర్‌రావుకు మళ్లీ పదవిని ఎందుకు పొడిగించారు..? ఆ నిర్ణయం వెనుక కారణాలు ఏంటి..? అంటూ కేసీఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఒకే వ్యక్తికి రెండు కీలక పోస్టులు ఎందుకు..?, పరిపాలనా నియమావళికి విరుద్ధంగా ఒకే వ్యక్తికి రెండు కీలక బాధ్యతలు అప్పగించడంపై కూడా సిట్ అధికారులు ప్రశ్నలు సంధించారు. ఒకే వ్యక్తికి రెండు కీలక పోస్టులు ఎందుకు అప్పగించారు..?, అది ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో సంబంధం ఉందా..? అనే కోణంలో సిట్ విచారణ కొనసాగినట్లు సమాచారం.ఎమ్మెల్యేల కొనుగోలు కేసు సమయంలో తీసుకున్న చర్యలపై కూడా సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. 'మీ పార్టీ ఎమ్మెల్యేలు ఇతర పార్టీలకు వెళ్తున్నారని మీకు ఎలా తెలిసింది?, ఆ సమాచారం ఫోన్ ట్యాపింగ్ ద్వారానే వచ్చిందా..? అనే అనుమానాలతో అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. పార్టీ ఫండ్‌తో ఫోన్ ట్యాపింగ్ పరికరాల కొనుగోలు..? చేశారా అని సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఈ విచారణలో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ పరికరాల కొనుగోలుకు పార్టీ ఫండ్‌ను కేటాయించారా..? ప్రభుత్వ నిధులు కాకుండా పార్టీ డబ్బులు ఎందుకు ఉపయోగించారు..? అంటూ సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం.

**ఇంకెన్నాళ్లు...**
ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును టీవీ సీరియల్ లాగా సాగదీస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలోని తన నివాసంలో మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. దర్యాప్తు మొదలై ఇప్పటికే రెండేళ్లకు పైగా అవుతోందన్నారు. కేసీఆర్ కుమార్తె కవితనే తన భర్త ఫోన్ ట్యాప్ అయిందని ఆరోపించారని గుర్తుచేశారు. హైకోర్టు జడ్జిల ఫోన్లు ట్యాప్ అయ్యాయంటూ రాష్ట్ర పోలీసులు హైకోర్టులో అఫిడవిట్ వేశారని, ఇంకెన్నేళ్లు దర్యాప్తు చేస్తారని ప్రశ్నించారు. ట్యాపింగ్ ఎవరు చేసినప్పటికీ ప్రభుత్వం ద్వారా జరిగిందనేది వాస్తవమని, అందరి ఫోన్లూ ట్యాప్ అయ్యాయని చెప్పారు. ట్యాపింగ్ తీవ్రమైన నేరారోపణ ఉన్న కేసు అని, ఈ ఘటనలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు.కాంగ్రెస్ బీఆర్ఎ?సలు అవినీతికి కొమ్ముకాస్తున్నాయని, ఆ పార్టీలపై ప్రజలకు విశ్వాసం లేదన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెబుతార పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబం ఆస్తుల వాటాల కోసం కొట్టుకుంటుంటే రేవంత్ సర్కారులో మంత్రులు కూడా రోడ్డున పడి డబ్బుల వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఆరోపించారు. ఉద్యోగులకు పదవీ విరమణ ప్రయోజనాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో తెలంగాణ సర్కారు ఉందని ఆయన అన్నారు.

# తారక్‌తోనే గాడ్ ఆఫ్ వార్



గాడ్ ఆఫ్ వార్ ..టాలీవుడ్ లో ఈ సినిమా చుట్టూ నడుస్తున్న డిస్కషన్ మరే సినిమాకు ఇటీవల కాలంలో జరగలేదేమో. మొదట ఈ సినిమా అల్లు అర్జున్ హీరోగా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వస్తుందని ప్రకటించారు. కానీ బన్నీ నటించిన పుష్ప తర్వాత సీన్ మారింది. పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసిన బన్నీ తెలుగు దర్శకులతో సినిమా చేసే ఇంట్రెస్ట్ చూపలేదు. దాంతో త్రివిక్రమ్ ఈ కథని ఎన్టీఆర్ చేయాలనీ డిసైడ్ అయ్యాడు. ఎన్టీఆర్ కు కథ చెప్పడం అందుకు ఓకే చెప్పడం కూడా జరిగింది. ఎన్టీఆర్ కూడా కుమారస్వామికు సంబంధించి బుక్ ను చదువుతూ మీడియా కంటపడంతో త్రివిక్రమ్ ? ఎన్టీఆర్ సినిమా ఫిక్స్ అని న్యూస్ హల్ చల్ చేసాయి. యుద్దానికి అధిపతిగా, దైవ స్వరూపంగా తారక్ నటన మరియు ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా ఒక విజువల్ గ్రాండియర్‌గా త్రివిక్రమ్ ఈ కథను సిద్ధం చేసాడని టాక్ వినిపించింది. కానీ మొన్నామధ్య ఈ సినిమాని అల్లు అర్జున్ చేయాలనుకుంటున్నట్టు బాలీవుడ్ మీడియాతో ఫేక్ ప్రాపగాండా చేశారు. దాంతో అసలు ఈ సినిమా ఎవరితో ఉంటుందా అని కన్ఫ్యూజ్ అయ్యారు సినిమా ప్రేక్షకులు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా అన్ని గందరగోళాల తర్వాత చివరికి తారక్ వద్దకు వచ్చి చేరింది. ప్రస్తుతం ఎన్టీఆర్ చేస్తున్న ప్రశాంత్ నీల్ సినిమా జూన్ 2026 నాటికి పూర్తి కానుంది. ఆ వెంటనే అంటే 'గాడ్ ఆఫ్ వార్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ లోపు త్రివిక్రమ్ ప్రస్తుతం చేస్తున్న వెంకీ సినిమా పూర్తి చేసి, ఈ పౌరాణిక చిత్రం కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులను పక్కాగా సిద్ధం చేస్తున్నారు. హారిక హాసిని క్రియేషన్స్ మరియు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ సినిమాను పాన్-వరల్డ్ స్థాయిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాయి.




# శరవేగంగా వారణాసి మూవీ షూటింగ్


## రైట్స్ కోసం డిస్ట్రిబ్యూటర్ల క్యూ అంటూ వార్తలు

బాహుబలి, ఆర్ఆర్ఆర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయి దాటి పాన్ వరల్డ్ రేంజ్‌కి దూసుకువెళ్లారు దర్శకధీరుడు రాజమౌళి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'. ఈ చిత్రంలో హీరోయిన్‌గా హాలివుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా నటిస్తుండగా, మలయాళ హీరో పృధ్వి రాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే తాజాగా ఈ సినిమా గురించి ఒక న్యూస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా షెడ్యూల్ హైదరాబాద్‌లోని కోకాపేట, అల్యూమినియం ఫ్యాక్టరీ పరిసరాల్లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో మహేశ్ బాబు- ప్రియాంక చోప్రాపై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు టాక్. ఈ షెడ్యూల్ క్లోజ్ అయిన వెంటనే, చిత్ర బృందం జార్జియా వెళ్లడానికి రడీ అవుతుందని సమాచారం. ఇదే టైంలో ఈ సినిమా డిస్ట్రిబ్యూషన్ రైట్స్ కోసం డిస్ట్రిబ్యూటర్లు క్యూ కడుతున్నారని సినీ సర్కిల్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏపీ, తూర్పు గోదావరి ఏరియాకు రూ.18 కోట్ల ఆఫర్ చేస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. నిజానికి ఈ రేంజ్‌లో భారీ ఆఫర్లు వచ్చినా తక్షణమే బిజినెస్ స్టార్ట్ చేసేందుకు జక్కన్న టీమ్ ఆసక్తిగా లేదని సమాచారం. ఎందుకంటే బాహుబలి, ఆర్ఆర్ఆర్ తరహాలోనే వారణాసి మూవీ విషయంలో కూడా రాజమౌళి స్ట్రాటజీ ఉంటుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అందుకే వారణాసి సినిమా పూర్తయ్యాకే పూర్తి స్థాయి మార్కెట్ వ్యూహంతో డిస్ట్రిబ్యూషన్‌కు వెళ్లాలని రాజమౌళి టీం ప్లాన్ అని చెబుతున్నారు.




# దరుంధర్-2 టీజర్ విడుదల

ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ హీరోగా వచ్చిన చిత్రం 'ధురంధర్'. గతేడాది చివర్లో విడుదలై సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించిన ఈ సినిమాకు సీక్వెల్ ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. 'ధురంధర్:ది రివెంజ్' పేరుతో మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మొదటి భాగం హిందీలో మాత్రమే విడుదల కాగా.. రెండో పార్ట్ హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. 'ఇది కొత్త భారతదేశం.. సరిహద్దులు దాటి చొచ్చుకువచ్చి దెబ్బకొట్టి తీరుతుంది' అని రణ్‌వీర్ సింగ్ రివెంజ్ డైలాగుతో అదరగొట్టారు.





# దురంధర్-2 షూట్‌లో డ్రోన్ వినియోగం

## నిషేధిత ప్రాంతం కావడంతో పోలీస్ కేసు

ముంబైలోని హై-సెక్యూరిటీ జోన్‌లో నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్ కెమెరాను ఉపయోగించినందుకు గాను బాలీవుడ్ మూవీ 'ధురంధర్ 2' చిత్ర బృందంపై ముంబై పోలీసులు కేసు నమోదు చేశారు. దక్షిణ ముంబైలోని పోర్ట్ ప్రాంతంలో ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా డ్రోన్‌ను వినియోగించినందుకు చిత్ర లొకేషన్ మేనేజర్ రింకూ రాజ్‌పాల్ వాల్మీకిపై పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు సమాచారం. గత మూడు రోజులుగా ముంబై ఫోర్ట్ ప్రాంతంలో 'ధురంధర్ 2' షూటింగ్ కొనసాగుతుండగా, చిత్ర బృందం ఈ చారిత్రాత్మక ఫోర్ట్ ప్రాంతాన్ని పాకిస్తాన్‌లోని ఒక పాత వీధిని తలపించేలా సెట్ వేసింది. ఫిబ్రవరి 1న జరిగిన షూటింగ్‌లో ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కూడా పాల్గొన్నారు. ఆ సమయంలోనే నిబంధనలకు విరుద్ధంగా గాలిలోకి డ్రోన్‌ను ఎగురవేయడం పోలీసుల దృష్టికి వచ్చింది. అయితే ముంబైలోని పోర్ట్ ప్రాంతం ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్థిక సంస్థలకు కేంద్రం కావడంతో ఇక్కడ భద్రతా కారణాల దృష్ట్యా డ్రోన్ల వినియోగంపై కఠినమైన ఆంక్షలు అమలులో ఉన్నాయి. అలాగే డ్రోన్ ఎగురవేయడానికి ముందు తీసుకోవాల్సిన తప్పనిసరి అనుమతులను చిత్ర యూనిట్ తీసుకోలేదని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో వెంటనే స్పందించిన పోలీసులు లొకేషన్ మేనేజర్‌కు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టారు. ఈ ఘటనలో ఎవరినీ అరెస్టు చేయనప్పటికీ, భద్రతా నిబంధనల ఉల్లంఘనపై కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు స్పష్టం చేశారు. హై-సెక్యూరిటీ జోన్లలో షూటింగ్ జరుపుకునేటప్పుడు చట్టపరమైన అనుమతులు కచ్చితంగా పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.





# రెయిన్ మ్యాన్ అంటూ ఆటపట్టించేవారు: మాధవన్

ఇటీవల 'ధురంధర్'లో కనిపించి ఆకట్టుకున్న నటుడు మాధవన్.. ఆ సినిమా షూటింగ్‌లో అందరూ తనను 'రెయిన్ మ్యాన్' అని పిలిచేవారని తెలిపారు. తాను ఎప్పుడు సెట్‌కు వెళ్లినా వర్షం పడేదని అందుకే అందరూ తనను అలా పిలిచేవారని చెప్పారు. ఆ సినిమాలో ఎక్కువ సన్నివేశాలు ఎండ లేకుండా తెరకెక్కించినవేనని.. అవే సినిమాకు మరింత అందానిచ్చాయని తెలిపారు. ఇకపోతే తన గ్యాప్‌పై ఆయన వివరాఉల పంచుకున్నారు. విశ్రాంతి అవసరం అనిపించి నాలుగేళ్లు విరామం తీసుకున్నట్లు నటుడు మాధవన్్ ÷ప్పారు. 2011 నుంచి 2015 వరకూ విరామం తీసుకున్న ఆయన 2016లో 'సాలా ఖదూస్'తో తిరిగి అలరించడం ప్రారంభించారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి పంచుకున్నారు. 'నేను చేస్తున్న పనిపై నిరాశ కలిగింది. అందుకే కొన్ని రోజులు విరామం తీసుకోవాలని భావించా. నాలుగేళ్లు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉన్నాను. కనీసం ప్రకటనల్లో కూడా నటించలేదు. దేశంలో పర్యటించాను. గడ్డం పెంచుకొని చెన్నై చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు భారత్‌లోని ఎన్నో అందమైన ప్రదేశాలకు వెళ్లాను. అక్కడ రిక్షా వాళ్ల దగ్గరనుంచి ప్రతిఒక్కరితో మాట్లాడాను. వాళ్ల జీవనశైలి, వారిని ఇబ్బందిపెట్టే విషయాల గురించి తెలుసుకున్నా. ఆ నాలుగేళ్ల పర్యటన నాకు జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పింది' అని మాధవన్ అన్నారు. విరామం తర్వాత చేయాలనుకున్న పాత్రలపై మరింత స్పష్టత వచ్చిందని మాధవన్ అన్నారు. తాను తిరిగి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో కొందరు దర్శక నిర్మాతలకు ముందుచూపు లేదని తెలుసుకున్నట్లు చెప్పారు. అప్పటి నుంచి కొత్త దర్శకులను వెతుకున్నట్లు వెల్లడించారు.



# నిజాయితీకి నిలువుటద్దం పారిశుద్య కార్మికురాలు పద్మ

**45 తులాల గొలుసు దొరికితే పోలీసులకు అప్పగింత**

**నిజాయితీకి మెచ్చి గొలుసుతో సత్కరించిన తలైవా**

నిజాయితీకి రోజులు లేవని అనే వారికి ఈ ఘటన ఒక మంచి ఉదాహరణ. నిజానికి మీలో ఎవరికైనా 45 తులాల బంగారు గొలుసు రోడ్డుపై దొరికితే ఏం చేస్తారు.. ఎవరు మనల్ని చూడటం లేదుగా అని చూసి, ఆ గొలుసును తీసుకొని జేబులో వేసుకుంటామా లేదా. కానీ ఈవిడ మాత్రం అలా చేయలేదు. తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన తన నిజాయతీని చాటుకుంది ఒక పారిశుద్ధ్య కార్మికురాలు. నిజాయితీకి ఉండే పవర్ ఎలాంటిది అంటే.. ఈ విషయం సూపర్ స్టార్ రజనీకాంత్ దృష్టికి వెళ్లింది. అసలు ఏం జరిగిందంటే..చెన్నై మహానగర పాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (50) అనే మహిళకు ఇటీవల రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారం దొరికింది. వాస్తవానికి ఆమె తనకు దొరికిన ఆ బంగారంపై ఎలాంటి ఆశపడలేదు. నిజాయితీగా తనకు దొరికిన ఆ 45 తులాల బంగారాన్ని పోలీసులకు అప్పగించింది. ఈ క్రమంలో పలువురు స్థానికులు ఆమెను అభినందించారు. తాజాగా విషయం తెలుసుకొని సూపర్ స్టార్ రజనీకాంత్ తన ఇంటికి పిలిచి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడి, ఆమెను సన్మానించారు. అనంతరం ఆమెకు సూపర్ స్టార్ రజనీకాంత్ ఒక బంగారపు గొలుసును గిఫ్ట్‌గా ఇచ్చారు. అలాగే భారత తపాలా శాఖ కూడా పద్మ నిజాయితీకి మెచ్చి అరుదైన గౌరవాన్ని అందించింది. ఇటీవల ఆమె ఫొటోతో కూడిన ప్రత్యేక పోస్టల్ స్టాంపును భారత తపాలా శాఖ రిలీజ్ విడుదల చేసింది. దీంతో పాటు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆమెకు రూ.15 లక్షల ప్రమాద బీమా పాలసీని కూడా ఇచ్చారు. అలాగే ఆమెను అభినందిస్తూ ప్రభుత్వం తరపున రూ.లక్ష నగదు బహుమతిని చెక్కు రూపంలో అందించారు.ఈ విషయం తెలుసుకున్న లలిత జువెలరీ అధినేత డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ కూడా పారిశుద్ధ్య కార్మికురాలు పద్మను వారింటికి పిలిపించి ఘనంగా సత్కరించారు. ఆమెకు శాలువా కప్పి సత్కరించడమే కాకుండా, ఒక వెండి పళ్ళాన్ని కానుకగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'లక్షల విలువైన బంగారం దొరికినప్పుడు మనసు చలించకుండా ఉండటం సామాన్యమైన విషయం కాదు. పద్మ వంటి వారు సమాజానికి ఆదర్శప్రాయులు' అని కొనియాడారు.



# పిఆర్‌పై పెద్దగా ఆధారపడను: రకుల్ ప్రీత్ సింగ్

బాలీవుడ్‌లో ఎప్పుడూ ఏదోఒక అంశం వైరల్‌గా మారుతూనే ఉంటుంది. ఒకప్పుడు బంధుప్రీతిపై, కొన్ని రోజుల క్రితం వర్కింగ్ అవర్స్ చర్చనీయాంశమైంది. ఇప్పుడు పీఆర్ వ్యవస్థపై అందరూ కామెంట్స్ చేస్తున్నారు. హిందీ చిత్ర పరిశ్రమలో పీఆర్ వ్యూహాలు మరో స్థాయికి చేరాయని పేర్కొంటున్నారు. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పబ్లిసిటీ సంస్కృతిపై స్పందించారు. 'పీఆర్ వ్యవస్థలు ఒక స్థాయి వరకూ మాత్రమే పనిచేయగలవు. మనం కష్టపడి పని చేసినప్పుడే దానికి తగిన ఫలితం వస్తుంది. గతంతో పోలిస్తే హిందీ చిత్ర పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. డబ్బు చెల్లించి ఇతరులపై బురద చల్లుతున్నారు. ఇంత నెగెటివిటీ సృష్టించే వాళ్లకు నిద్ర ఎలా పడుతుంది. వాళ్లకు మనస్సాక్షి ఉండదా అని ఎప్పుడూ అనుకుంటాను. ఇలాంటివారు ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నేను స్వయంగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. నాకు పీఆర్ అవసరం లేదని అన్నారు. ఇక ఫొటోగ్రాఫర్లపై కూడా రకుల్ అసహనం వ్యక్తంచేశారు. తాను ఒకే జీన్స్‌ను నెలకు ఐదు సార్లు వేసుకుంటానని అన్నారు. ఈ విషయాన్ని కూడా ఫొటోగ్రాఫర్లు పరిశీలిస్తున్నారని, వారికి హద్దు ఉండాలని చెప్పారు. తాను దుస్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనని తెలిపారు.



## రైతులకు తీవ్ర ద్రోహం చేసిన మోడీ

**- ఒప్పందంపై బిజెపి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి**

**- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై అఖిలేశ్ విమర్శలు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3( వెలుతురు):**

భారత్ అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఒప్పందంతో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం దేశ రైతులకు తీవ్ర ద్రోహం చేసిందని ఆయన ఫైర్ అయ్యారు. ఈ ఒప్పందం వల్ల అమెరికా వ్యవసాయోత్పత్తులకు భారత్ మార్కెట్‌ను తెరవడం.. దాదాపు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ద్రోహం చేసినట్లేనని ఆయన ఆరోపించారు. ఈమేరకు ఆయన మంగళవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'రైతులపై బిజెపి మళ్లీ దాడి చేసింది. ఈ ఒప్పందంపై బిజెపి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి. ఈ ఒప్పందం చేసుకోవాలని మీపై జరిగిన ఒత్తిడి ఏమిటి? అమెరికన్ వ్యవసాయోత్పత్తులు, ఆహార ధాన్యాలకు భారతదేశ మార్కెట్లను తెరవడం మన దేశ రైతులను మోసం చేయడమే. ఇప్పటికే దేశంలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. స్వాతంత్ర్యానికి ముందే బిజెపి సభ్యులు, వారి మిత్రపక్షాలు విదేశీయుల ఏజెంట్లుగా ఉన్నారు. నేటికీ వారు విదేశీ ఏజెంట్లుగానే ఉన్నారు. బిజెపి సభ్యులు, వారి మిత్రులు పదేపదే స్వావలంబన, స్వదేశీ గురించి మాట్లాడతారు. అలాంటిది.. దేశ ఆర్థిక వ్యవస్థను మోసం చేసినందుకు, అమెరికాతో ఒప్పందం చేసుకునేందుకు వారు ఎంత కమిషన్ సంపాదించారో ప్రజల్లోకి వెళ్లి చెప్పాలి' అని ఎక్స్ పోస్టులో అఖిలేష్ నిలదీశారు. అలాగే బిజెపి అనుసరిస్తున్న విధానాలు రైతులపై మాత్రమే కాకుండా దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాలపై కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఎందుకంటే ఆహార ధాన్యాలు, వ్యవసాయ ఉత్పత్తుల నుండి లాభాలు ఆర్జించడానికి దారితీస్తుంది. దీనివల్ల కొత్తగా మధ్యవర్తులు ఆవిర్భవిస్తారు. ఫలితంగా అన్ని ఆహార పానీయాలు మరింత ఖరీదవుతాయి. అదే సమయంలో బిజెపీ ఈ కంపెనీల నుండి విరాళాలను కూడా సేకరిస్తుంది. దీనివలన ఆహార, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మరింత పెరుగుతాయి. క్రమంగా ఇది మన రైతుల వ్యవసాయాన్ని, వారి ఆదాయాన్ని తగ్గిస్తుంది. వారి భూమిని ధనవంతులకు, కార్పొరేషన్లకు అమ్మవలసి వస్తుంది. భూమిని స్వాధీనం చేసుకోవమే బిజెపి, వారి మిత్ర పక్షాల అంతిమ లక్ష్యం అని అఖిలేష్ ఎక్స్‌లో తీవ్రంగా విమర్శించారు.

## గర్భిణికి ఎన్‌టి స్కాన్‌లో తప్పడు రిపోర్టు

**- విజయ డయాగ్నస్టిక్ సెంటర్‌కు భారీ జరిమానా**




**హైదరాబాద్,ఫిబ్రవరి 3( వెలుతురు):**

తప్పుడు రిపోర్టులు ఇచ్చిన విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు వినియోగదారుల హక్కుల కమిషన్ భారీ జరిమాన విధించింది. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతానికి చెందిన భార్గవి అనే గర్భిణి, తన గైనకాలజిస్ట్ సూచన మేరకు ఎన్‌టీ స్కాన్ కోసం స్థానిక విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఆశ్రయించింది. అయితే పరీక్ష అనంతరం శిశువు ఆరోగ్య పరిస్థితి అంతా సాధారణంగానే ఉందని సదరు సెంటర్ సిబ్బంది రిపోర్టు ఇచ్చింది. ఆ రిపోర్టుపై అనుమానం వచ్చిన భార్గవి మరో డయాగ్నోస్టిక్ సెంటర్‌లో తిరిగి పరీక్ష చేయించుకోగా షాకింగ్ నిజం వెలుగులోకి వచ్చింది. కడుపులోని శిశువు మెడపై సుమారు 11 ఎంఎం మేర సిస్ట్ (గడ్డ) ఉన్నట్లు రెండో రిపోర్టులో తేలింది. దీంతో విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ ఇచ్చిన తప్పుడు రిపోర్టును నమ్మి ఉంటే తల్లీబిడ్డల ప్రాణాలకు ముప్పు వాటిల్లేదని ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు, వైద్యుల సలహా మేరకు తన గర్భాన్ని తొలగించుకోవాల్సి వచ్చిందని తెలిపింది. అలాగే తనకు తప్పుడు రిపోర్టులు ఇచ్చిన డయాగ్నోస్టిక్ సెంటర్ సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆమె వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ కేసును విచారించిన కమిషన్, విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ వైఖరిలో స్పష్టమైన నిర్లక్ష్యం ఉందని నిర్ధారించింది. దీంతో బాధితురాలికి కలిగిన మానసిక వేదనకు గానూ రూ. 2 లక్షల పరిహారం, కేసు ఖర్చుల నిమిత్తం మరో రూ. 20 వేలు, పరీక్ష ఫీజు రూ. 1,700 తక్షణమే చెల్లించాలని సదరు యాజమాన్యాన్ని ఆదేశిస్తూ కీలక తీర్పునిచ్చింది.

## వాణిజ్య ఒప్పందం స్థిరత్వానికి మైలురాయి

**- చంద్రబాబు, సోమిరెడ్డిలపై దుర్భాషలు**

**- మాజీమంత్రి కాకానికి పోలీసుల నోటీసులు**



**నెల్లూరు,ఫిబ్రవరి 3( వెలుతురు):**

మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై మరోమారు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అధికారులు నోటీసులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో పరుష పదజాలంతో దుర్భాషలాడిన ఆరోపణలపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో నెల్లూరు రూరల్, పొదలకూరు, మనుబోలు పోలీస్ స్టేషన్లలో కాకాణిపై కేసులు నమోదయ్యాయి. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సోమిరెడ్డి తల్లిదండ్రులపైనా కాకాణి దుర్భాషలాడారు. ఈ నేపథ్యంలో పోలీసులు మంగళవారం కాకాణి నివాసానికి వెళ్లి, ఆయనతో మాట్లాడిన అనంతరం నోటీసులు అందజేశారు. ఈ కేసుల్లో విచారణకు సహకరించాలని, అవసరమైన వివరాలు అందించాలని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో నెల్లూరు జిల్లాలో రాజకీయం మరింత వేడెక్కింది. పోలీసులు నోటీసులు ఇచ్చారని.. సాయంత్రమే విచారణకు రావాలని చెప్పారని మాజీ మంత్రి కాకాణి తెలిపారు. తాను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు గాను విచారణకు పిలిచినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఏ అంశంలో తాను ఆరోపణలు చేశానో స్పష్టంగా చెప్పాలని పోలీసులను అడిగినట్లు తెలిపారు. ఏ అంశంలో విచారణకి రమ్మంటున్నారో చెబితే, వాటికి సంబంధించిన ఆధారాలు తీసుకువెళతానన్నారు. ఎఫ్ఐఆర్‌లో ఏ అంశం ఉందనేది స్పష్టత లేదన్నారు మాజీ మంత్రి. కేసుకు సంబంధించిన వివరాలు ఇస్తే, విచారణకు హాజరవుతానని కాకాణి గోవర్ధన్ స్పష్టం చేశారు.

## వీఎస్ఆర్ కంపెనీకి విమానయానశాఖ షాక్

**- అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డిజిసిఎ దర్యాప్తు**

**- బ్యాలెన్స్ షీ, లాగ్ బుక్‌ను చెక చేయనున్న అధికారులు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3( వెలుతురు):**

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. వీఎస్ఆర్ వెంచర్స్‌పై స్పెషల్ ఆడిట్‌కు ఆదేశించింది. ఫిబ్రవరి 15వ తేదీలోగా ఆడిట్ పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆడిట్‌లో భాగంగా వీఎస్ఆర్ కంపెనీకి చెందిన బ్యాలెన్స్ షీట్స్, లాగ్ బుక్స్‌ను అధికారులు చెక్ చేయనున్నారు. ఈ చెకింగ్స్ ద్వారా ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన మెయిన్‌టెన్స్ వివరాలు




తెలుసుకో నున్నారు. ప్రోటోకాల్ ప్రకారం లాగ్ బుక్ ఫిల్ చేస్తున్నారా? లేదా గుర్తించనున్నారు. మరో వైపు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) కూడా ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తోంది. కాగా, అజిత్ పవార్ లియర్‌జెట్ 45చీఖీ విమానంలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈ లియర్‌జెట్ 45చీఖీ విమానం వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందినది. విమానాలను అ÷-దదెకు ఇచ్చే అతి పెద్ద సంస్థలలో వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఒకటి. ప్రమాదం జరిగిన తర్వాత సంస్థ యజమాని వీకే సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. 'నా దగ్గర ఉన్న విమానాలు అన్నీ చాలా మంచి కండీషన్‌లో ఉన్నాయి. అలాంటి వాటిని ఎందుకు నిలిపివేస్తాను. లియర్‌జెట్ విమానాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అలాంటి వాటిని నేను కచ్చితంగా నిలిపివేయను' అని స్పష్టం చేశారు. అజిత్ అనంతరావు పవార్ జనవరి 28వ తేదీన బారామతిలో జరిగే ఓ కార్యక్రమానికి వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లియర్‌జెట్ 45చీఖీ విమానంలో బయలుదేరారు. బారామతి ఎయిర్‌పోర్టు వద్ద విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ల్యాండ్ కావాల్సిన విమానం మళ్లీ గాల్లోకి లేచింది. ఉదయం 8.45 గంటల సమయంలో నేలపై పడి పేలిపోయింది. అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ఈ ప్రమాదంలో చనిపోయారు.

## రెండోరోజూ ఉభయసభల్లో గందరగోళం

**- అమెరికాతో ట్రేడ్ డీల్‌పై చర్చకు పట్టు**

**- లోక్‌సభలో విపక్షాల ఆందోళనతో సభ వాయిదా**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3( వెలుతురు):**

ప్రతిపక్షాల నిరసనల మధ్య మంగళవారం లోక్‌సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తూ వెల్‌లోకి దూసుకువెళ్లడంతో గందరగోళం నెలకొంది. కొత్తగా ప్రకటించిన భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ చేపట్టాలంటూ కాంగ్రెస్ ఎంపి కె.సి.వేణుగోపాల్ వాయిదా తీర్మానం సమర్పించారు. దీనిపై చర్చించాలని డిమాండ్ చేస్తూ వెల్‌లోకి దూసుకుని వచ్చారు. అయితే స్పీకర్ ఓం బిర్లా పదేపదే వారిని సముదాయించే ప్రయత్నం చేశారు.రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్‌పై చర్చ జరగాల్సి ఉందన్నారు. చర్చల ద్వారానే సమ్యలకు పరిష్కారం దక్కుతుందని అన్నారు. నినాదాలు, ఆందోళన సరికాదని అన్నారు. అయినా విపక్షం వెనక్కి తగ్గకపోవడంతో సభను మధ్యాహ్నం 12గంటలకు వాయిదా వేశారు. ఇక వాయిదా తీర్మనంలో కెసి వేణుగోపాల్ పలు అంశాలు ప్రస్తావించారు. నివేదించిన ఒప్పందంలో గణనీయమైన ఆర్థిక, వ్యవసాయ, వ్యూహాత్మక చిక్కులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం అధికారిక పకటన చేయలేదు అలాగే పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోలేదని అన్నారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో నిబంధనలు, షరతులు దేశ ప్రజలు తెలుసుకునే హక్కు ఉందని, అదేవిధంగా ప్రభుత్వం అన్ని వివరాలను




పార్లమెంట్ మరియు దేశ ప్రజల ముందు ఉంచడం అత్యవసరం అని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ అంశం ఆవశ్యకత, ప్రజాప్రాముఖ్యత దృష్ట్యా, ఈ అంశంపై వాయిదా తీర్మానం ద్వారా తక్షణ చర్చకు అర్హత ఉందని పేర్కొన్నారు. భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నే స్వయంగా సోషల్‌మీడియా ద్వారా సోమవారం ప్రకటించారు. ఈ అంశంపై మంగళవారం పార్లమెంటు దద్దరిల్లింది. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష సభ్యులు ఇటీవల యూరోపియన్ యూనియన్‌తో, తాజాగా అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలపై చర్చ జరపాలని పట్టుబట్టాయి. దీంతో సభలో గందరగోళం నెలకొంది. రాజ్యసభలో ఈ ఒప్పందాలపై జైరాం రమేష్ చర్చకు లేవనెత్తరు. ఈ విషయంపై రాజ్యసభ స్పీకర్ సి.పి రాధాకృష్ణన్ స్పందించి.. తరువాత చర్చిస్తామని చెప్పి.. సభను మధ్యాహ్నం 12 వరకువాయిదా వేశారు. లోకసభలోనూ ఇదే తీరు నెలకొనడంతో.. దిగువ సభ కూడా మధ్యాహ్నానికి వాయిదా పడింది. ఇకపోతే మాజీ ఆర్మీ జనరల్ ఎంఎం.నరవణెకి చెందిన ఒక పుస్తకం నుడి కొన్ని అంశాలను ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ సోమవారం లేవనెత్తిన సంగతి తెలిసిందే. నవరణె ప్రచురించని పుస్తకం నుండి కొన్ని కోట్‌లను ఉపయోగించి కాంగ్రెస్ పార్టీపై తేజస్వీ సూర్య చేసిన ఆరోపణలకు ప్రతిస్పందించేందుకు రాహుల్‌గాంధీ యత్నించారు. ఆయనకు అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవడంలో సభలో గందరగోళం నెలకొంది. దీంతో లోక్‌సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది.మరోవైపు కాంగ్రెస్ నేతలు పార్లమెంటరీ పార్టీ ఆఫీస్‌లో సమావేశమయ్యారు. సోమవారం లోక్‌సభలో ప్రతిపక్ష, అధికార పక్షాల సభ్యుల మధ్య వాగ్వాదం జరిగిన నేపథ్యంలో ఇకపై పార్లమెంట్‌లో లేవనెత్తాల్సిన ప్రశ్నలు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు.

## అధ్వాన్న రోడ్డు దుస్థితిపై ఆందోళన

**- మూకుమ్మడిగా గ్రామస్థుల నిరసన ధర్నా**

**- దిగివచ్చిన అధికారులు..పరిష్కారానికి హామీ**

జనగామ,ఫిబ్రవరి 3( **వెలుతురు**):

రోడ్డు అధ్వాన్నంగా ఉన్నప్పటికీ పట్టించుకోక పోవడంపై గ్రామంలోని యువత ఏకమయ్యింది. సమస్యపై ధర్నాతో అధికారుల దృష్టికి తీసుకుని వచ్చింది. జనగామ జిల్లాలోని కొడవటూరు కమాన్ క్రాస్ నుంచి బచ్చన్నపేట ఎస్సార్ పెట్రోల్ బంక్ వరకు గుంతలమయంతో అధ్వానంగా మారిన జనగామ- సిద్దిపేట రహదారిని వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేస్తూ ఫైట్ ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో మంగళవారం భారీ రాస్తారోకో ధర్నా నిర్వహించారు. రెండు గంటల పాటు నిర్వహించిన ధర్నాలో జనగామ, ఆలేరు, సిద్దిపేట వైపు వెళ్లే వాహనాలు ఎక్కడెక్కడ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పలువులు మాట్లాడుతూ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం మూలంగా ప్రతిరోజు ఎంతోమంది ఈ గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారని అన్నారు. బైకులపై వెళ్లిన పలువురు యువకులు మృతి చెందిన సంఘటనలు ఎన్నో జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు పత్రికల ద్వారా సమస్యను విన్నవించిన కూడా అధికార యంత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవ రిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వివిధ



వ్యాపారాలు చేసుకుంటున్న వారి షాపుల్లోకి విపరీతంగా దుమ్ము వెళ్లడంతో వారు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. మాస్క్ పెట్టితేనే షాపు తెరవాలే తప్ప, వేరే మార్గం లేదన్నారు. కలెక్టర్ రావాలి. రోడ్డు నిర్మాణం పై హామీ ఇవ్వాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా విరమించాలని ఎస్ఐ హమీద్ కోరిన వారు వినలేదు. జిల్లా స్థాయి అధికారులు రావాలి, తమకు కచ్చితంగా హామీ ఇవ్వాలి అంటూ మొండికేశారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ హస్సేన్ రాస్తారోకో వద్దకు వచ్చి, రోడ్డు నిర్మాణంపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో మాట్లాడి, పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో ్ర÷ట్ ఫర్ బచ్చన్నపేట యూత్ సభ్యులు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ద్రాక్షారమంలో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

**- రూ.21 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులు**

**కోనసీమ,ఫిబ్రవరి 3( వెలుతురు):**

మండలంలోని ద్రాక్షారామ గ్రామంలో రూ. 9.50 లక్షల వ్యయంతో నిర్మించే రెండు సిమెంట్ రోడ్లకు ,అన్నయ్యపేట గ్రామంలో రూ. 11.50 లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం రూ. 21 లక్షలతో చేపడుతున్న ఈ రోడ్ల నిర్మాణ పనులు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరచనున్నాయని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషితో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే ప్రధాన లక్ష్యమని, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు రోజువారీ జీవనం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఎనర్జీలతో ఈ రోడ్లు త్వరలో పూర్తవుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాస్, ఏఈ యేసు రత్నం,రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు ముప్పనపల్లి గణెళిష్, టేకుమూడి సత్యనారాయణ, ఎంపీటీసీ, కూటమి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీపై కేబినెట్ కీలక నిర్ణయం

**- అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్**

**- కమిషనర్ ఆఫ్ ఎంక్వరీస్‌కు అప్పగించాలని తీర్మానం**

**అమరావతి,ఫిబ్రవరి 3( వెలుతురు):**

తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అసలు సూత్రధారులను తేల్చేందుకు విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మూడు గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో సిట్ నివేదికపైనా చర్చ జరిగింది. ఆ నివేదికలో పాత్రధారులపైనే చర్యలకు సిట్ సిఫార్సు చేసిందని అభిప్రాయపడింది. సిట్ విచారణ, ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి సమర్పించిన అంశాల్లో తేడాలను మంత్రివర్గం గుర్తించింది. ఈ మూడింటిపై అధ్యయనం చేసి వాస్తవాల సమర్పణకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విచారణలో ఉన్న వాస్తవాలు ఛార్జ్‌షీట్‌లో ఎందుకు నమోదు చేయలేదనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. సిట్ నివేదికలోని లోపాలను సరిచేసి, అసలు సూత్రధారులను కనుగొనేందుకు కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించింది. అప్పట్లో పర్చేస్ కమిటీకి సభ్యులు కాని భూమన కరుణాకర్ రెడ్డిని ప్రత్యేక ఆహ్వానితుడిగా పిలిచారని సీఎం చంద్రబాబుకు మంత్రులు వివరించారు. అయితే, ఆనాడు కమిటీ సభ్యులుగా ఉన్న తనను, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని పిలవలేదని మంత్రి పార్థసారథి చెప్పారు. రసాయనాల మిశ్రమం కలిసిన లడ్డూలను అయోధ్యకు కూడా పంపారని



కేబినెట్‌లో అధికారులు పేర్కొన్నారు. నెయ్యి టెండర్ నిబంధనలను మార్చడంపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఫేక్ డాక్యుమెంట్లతో టెండర్ దక్కించుకున్నారని, టెండర్ నిబంధనలను మార్చినప్పటికీ ఈఓగా ఉన్న సింఘాల్ అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంపై పలువురు మంత్రులు ప్రశ్నలు లేవనెత్తారు. 2022లో సీఎఫ్‌టీఆర్ఐ నివేదికలో నెయ్యి కల్తీ జరిగిందని నివేదిక వచ్చినా పట్టించుకోకపోవడంపై చర్చించారు. అప్పటి అధికారులు బాలాజీ, సుబ్రహ్మణ్యం దానిని పక్కన పెట్టారని నివేదికలో పేర్కొన్నారు. ఎన్‌డీడీబీ నివేదికలో యానిమల్ ఫ్యాట్ ఉందని తేలిందని, అదే విషయాన్ని ముఖ్యమంత్రి చెప్పారని మంత్రులు తెలిపారు. సిట్ నివేదికలో కొంతమంది పేర్లు పేర్కొన్నప్పటికీ, చివరి ఫైడింగ్స్‌లో వాటిని పేర్కొనకపోవడంపై చర్చ జరిగింది. ఈ లోపాలన్నింటిపై కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించాలని కేబినెట్ నిర్ణయించింది. కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్ నివేదికను సాధ్యమైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించింది. టెండర్ ప్రక్రియలో లోపాలపై దృష్టి సారించాలని కమిటీకి మంత్రిమండలి సూచించింది. సహకార డెయిరీలను పక్కన పెట్టేందుకు పథకం రూపొందించారని కేబినెట్ పేర్కొంది. సహకార డెయిరీలను పక్కన పెట్టడం ద్వారా బోగస్ డెయిరీలను రంగంలోకి తీసుకువచ్చారని అధికారులు వివరించారు. దీనిపైనా ఎంక్వైరీ కమిటీ దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు. అడ్వకేట్ జనరల్, సీనియర్ అధికారుల అభిప్రాయాలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అప్పటి చైర్మన్ సుబ్బారెడ్డి పాత్ర గురించి సిట్ నివేదికలో ఏమైనా పేర్కొన్నారా? అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఛార్జ్‌షీట్‌లో యానిమల్ ఫ్యాట్ ఉందని పేర్కొన్నారా? అని కూడా పవన్ అడిగారు. ఛార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో స్పష్టంగా పేర్కొన్నారని పవన్‌కు చెప్పారు అధికారులు. అసలు సూత్రధారులను వెంటనే తేల్చాల్సిన అవసరం ఉందని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. సిట్ నివేదికలో లోపాలు ఉన్నాయని, అసలు సూత్రధారులను బయటకు తీసుకురాలేకపోయిందని మంత్రులు పేర్కొన్నారు. అందువల్ల వెంటనే అసలు సూత్రధారులపై ఫోకస్ పెట్టాలని మంత్రులు చెప్పారు. ఈ విషయాలను బహిర్గతం చేసేందుకే కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్‌కు అప్పగించామని ముఖ్యమంత్రి తెలిపారు. నివేదిక వచ్చిన వెంటనే ఎవరిపై చర్యలు తీసుకోవాలో నిర్ణయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.


**Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com**